## రక్షిత మంచి నీటిని అందించాలి

- మేస్త్రీలను విధుల్లోకి తీసుకోవాలి - డిఆర్‌ఓకు సిపిఐ నేతల వినతి

**ఒంగోలు టౌన్, మార్చి 24, ప్రభాతవార్త**



త్రాగునీటి సరఫరా, ఉద్యోగ భద్రత అంశాలపై సిపిఐ నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీను గ్రీవెన్స్ సెల్‌లో డిఆర్‌ఓకు వినతి పత్రం అందజేశారు. శిధిలావస్థలో ఉన్న ఫిల్టర్ బెడ్స్ మార్చి పగటి వేళల్లో త్రాగునీరు సరఫరా చేయాలని కోరారు. వేసవి నీటి ఎద్దడి దృష్ట్యా శివారు కాలనీ ప్రజలకు ట్యాంకర్‌ల ద్వారా త్రాగునీరు అందించాలన్నారు. నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న మేస్త్రీల, విద్యుత్ శాఖలో మీటర్ రీడర్‌ల ఉద్యోగ భద్రతపై సందిగ్ధత తొలగించాలన్నారు.

## ఎఐవైఎఫ్ జాతీయ మహాసభల లోగో ఆవిష్కరణ

**ఒంగోలు టౌన్, మార్చి 24, ప్రభాతవార్త**




ఎఐవైఎఫ్ జాతీయ మహాసభల లోగోను స్థానిక మల్లయ్య లింగం భవనంలో మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పరిస్థితులు బాగా లేవన్న అభిప్రాయం యువతలో వుందని, దేశీయంగా విద్య, ఉపాధి అవకాశాలు మెరుగవ్వాలని కోరుకుంటున్నారని, ఎన్‌డిఎ ప్రభుత్వం కుటిల రాజకీయాలకు యువత భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. కేంద్రానికి ఊడిగం చేస్తున్న ప్రభుత్వాలతో రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని, యువజన సంక్షేమంపై మే 15-18 తేదీలలో జరిగే జాతీయ మహాసభలలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కరుణానిధి, ప్రభాకర్, ఎఐఎస్‌ఎఫ్ పవన్, రామాంజి పాల్గొన్నారు.

## మహిళలు, పిల్లల సలహా కేంద్రాల గురించి ప్రస్తావించిన ఎంపి మాగుంట

**ఒంగోలు టౌన్, మార్చి 25, ప్రభాతవార్త**



దేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో, ప్రకాశం జిల్లాలో మహిళలు, పిల్లల సలహా కేంద్రాల నిర్మాణం, అభివృద్ధి, పథకాలు, కేటాయించిన-వినియోగించిన నిధులు, పనితీరు, సిబ్బంది గురించి పార్లమెంట్ సమావేశాల్లో ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి ప్రస్తావించారు. ఇందుకు కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సావిత్రీ ఠాకూర్ సమాధాన మిస్తూ -జిల్లా కేంద్రాల్లో వన్‌స్టాప్ సెంటర్స్ ద్వారా రక్షణ, వైద్య, న్యాయసేవలు, కౌన్సిలింగ్, తాత్కాలిక వసతి అందుతాయని, ఆకాంక్ష జిల్లాలతో పాటు నేరాల సంఖ్య పెరిగిన, భౌగోళిక పరిస్థితులు భిన్నంగా వున్న చోట అదనపు కేంద్రాలు పనిచేస్తాయన్నారు. మిషన్ వాత్సల్య పథకం సత్ఫలితాలు ఇస్తోందన్నారు. దేశంలో 894 వన్‌స్టాప్ సెంటర్స్ ఆమోదించబడగా, 802 నిర్వహణలో వున్నాయని, గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.1394.15 లక్షలు నిధులు మంజూరు అయ్యాయన్నారు.

## వేమా ఎల్లయ్య ఆదర్శప్రాయులు

**ఒంగోలు టౌన్, మార్చి 25, ప్రభాతవార్త**



దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్‌లో మాజీ శాసనసభ్యులు వేమా ఎల్లయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు మాట్లాడుతూ ప్రజాసేవ పరమాధిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన వేమా ఎల్లయ్య సంతనూతలపాడు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, నేటితరం ఆ మహానేతను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో చిట్టిమాల సంపత్, చప్పిడి కోటేశ్వరరావు, కృపారావు, సుదర్శి శ్రీను, రజనీకాంత్, పీటర్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక దివ్యధామం షాంగ్రీలా ఆశ్రమం

**ఒంగోలు టౌన్, మార్చి 24, ప్రభాతవార్త**



ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా శ్రీగిరి దేవస్థానం ఛైర్‌పర్సన్ ఆలూరి ఝాన్సీరాణి ఉత్తర అమెరికాలోని యాత్రా స్థలాలు సందర్శించారు. బోస్టన్‌లో మహాలక్ష్మి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం హోలీ సంబరాలలో పాల్గొన్నారు. అట్లాంటా సమీపంలోని షాం గ్రీలా ఆశ్రమానికి వెళ్లగా సిఇఓ శశిభూషణ్ సాదర స్వాగతం పలికారు. కుర్తాళం పీఠం ఆశీస్సులతో చేపడుతున్న కార్యక్రమాలను, వేద పాఠశాల, గోశాల, శంకరాచార్య విగ్రహ ఏర్పాటును వివరించారు. సనాతన ధర్మ పరిరక్షణకు చేస్తున్న కృషిని ఝాన్సీరాణి అభినందించి ఆశ్రమ అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు. కార్యక్రమంలో శ్రీగిరి దేవస్థానం అమెరికా ప్రతినిధి ఆలూరి శ్రీనివాసచరణ్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు గడువులోపు పరిష్కారించాలి: డిఆర్‌ఓ

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో వచ్చే అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు అధికారులకు సూచించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్‌ఎస్) కార్యక్రమంలో జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, పార్ధసారధి, జాన్సన్, విజయజ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిర్దేశించిన గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చు అర్జీదారులకు పోయిన సోమవారం నుండి భోజన సదుపాయాన్ని అన్న క్యాంటీన్‌లు నిర్వహించే హరేకృష్ణ మూవ్మెంట్ వారి తో భాగస్వామ్యం అయ్యి అర్జీదారులకు ఉచితంగా భోజన ఏర్పాట్లు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈరోజు జరిగిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేసు గారు స్వయంగా అర్జీదారులకు అన్నం వడ్డించి వారితో పాటే కలిసి భోజనం చేసి పదార్థాల యొక్క నాణ్యతను పరిశీలించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో 292 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అధికారుల వేదింపులతో మాజీ రేషన్ డీలర్
## దళిత నేత నరసింహారావు గుండెపోటుతో మృతి

- బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంకే సుబ్బారావు ధ్వజం

**సంతనూతలపాడు, మార్చి 24, ప్రభాతవార్త**



సంతనూతలపాడు అంబేద్కర్ నగర్‌కు చెందిన దళిత రేషన్ డీలర్ యండ్రపాటి నరసింహారావు(64) పై ఒక పక్క కూటమి ప్రభుత్వం, మరో పక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పదే పదే వేధించి ఈ మేరకు రేషన్ షాపుపై కేసు నమోదు చేసి రేషన్ డీలర్‌ను తొలగించడం వల్ల మానసిక క్షోభతో గుండెపోటుతో మృతి చెందాడని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంకే సుబ్బారావు ఆరోపించారు. దళిత వర్గానికి చెందిన నరసింహారావుకు సోమవారం నాడు గుండెపోటు రావడంతో ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందారు. మృతి చెందిన నరసింహారావుకు ఒక కుమార్తె, కుమారుడు కలరు. నరసింహారావుకు సొంతగృహం కూడా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కాలం నుండి రేషన్ షాపు ద్వారా నరసింహారావు తన జీవనోపాధి కొనసాగిస్తున్నారు. అయితే నరసింహారావు డీలర్ షిప్‌ను కుట్రతో తొలగించేందుకు కూటమి ప్రభుత్వం ప్రతినిధులు ఎన్‌ఫోర్స్‌మెంటన అధికారులచే దాడులు చేయించి ఈ మేరకు కేసు నమోదు చేయించి రేషన్ షాపును తొలగించారని బీజేపీ రాష్ట్ర నేత సంకే సుబ్బారావు ఆరోపించారు. ఒక దళిత వర్గానికి చెందిన రేషన్ డీలర్ నరసింహారావుపై ఇటువంటి దాడులు తగవని సుబ్బారావు ధ్వజమెత్తారు. రేషన్ డీలర్లు ఎవరైనా రేషన్‌ను బ్లాక్ మార్కెట్లో విక్రయించని వారు ఉన్నారా అంటూ సుబ్బారావు ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు దళిత నేత నరసింహారావు ఒక్కరే దొరికారా అంటూ బీజేపీ నేత మండిపడ్డారు. ఎమ్మెల్యే విజయ్‌కుమార్ స్పందించి నిరుపేద దళిత వర్గానికి చెందిన నరసింహారావు కుటుంబానికి రేషన్ షాపును మంజూరు చేయించి వారిని ఆదుకోవాలని కోరారు. దళిత నేత రేషన్ మాజీడీలర్ నరసింహారావు మృతదేహానికి మంగళవారం సంతనూతలపాడులో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, పలువురు దళిత నేతలు నరసింహారావు మృతదేహాన్ని సోమవారం మధ్యాహ్నా ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో సందర్శించారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## కలెక్టరేట్‌లో ఉచితభోజన నిర్వహణను పరిశీలించిన డిఆర్‌ఓ

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు కలెక్టరేట్లో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు గత సోమవారం నుండి భోజన సదుపాయాన్ని అన్న క్యాంటీన్‌లు నిర్వహించే హరేకృష్ణ మూవ్మెంట్ వారితో భాగస్వామ్యం అయ్యి ఉచితంగా భోజన ఏర్పాట్లు చేస్తున్న సంగతి తెలిసిందే. సోమవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బంగి చినఓబులేసు స్వయంగా అర్జీదారులకు అన్నం వడ్డించి వారితో పాటే కలిసి భోజనం చేసి పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, పి.జీ.ఆర్.ఎస్ ఆడిట్ సూపరింటెండెంట్ మధుసూదనరావు పాల్గొన్నారు.

# పందెం కాస్తే.. పోతాయ్..!

- క్రికెట్ బెట్టింగ్ వలలో యువత
- ఆన్‌లైన్ యాప్‌లతోనూ నష్టపోతున్న వైనం
- జిల్లాలో ఎంతో మంది బాధితులు
- జిల్లాలో పదుల సంఖ్యలో అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు
- కొన్ని ఘటనలు పోలీసు స్టేషన్‌ల వరకు
- ఇంకా వెలుగులోకి రాని కేసులెన్నో

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలు నగరానికి చెందిన ఒక యువకుడు కాంట్రాక్టు ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ఈ యువకుడు బెట్టింగ్‌లకు అలవాటు పడి జీతం డబ్బులు పోగొట్టుకున్నాడు. స్నేహితుల నుంచి ఆన్‌లైన్ యాప్‌లో లక్షల్లో అప్పులు తీసుకుని మరి బెట్టింగ్‌లు పెట్టాడు. చివరకు అప్పుల బాధలు తట్టుకోలేక ఇంట్లో నుంచి వెళ్ళిపోయాడు. కుటుంబ సభ్యులు కొంత భూమి ఉంటే అమ్మి ఆ అప్పు తీస్తారు. కనిగిరి నియోజకవర్గంలో పలు మండలాల్లో బెట్టింగ్‌లకు అలవాటు పడి లక్షల్లో అప్పులు చేసి అవి తీర్చలేక పలువురు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అవి పోలీసుల దృష్టికి రానివి ఎన్నో ఉన్నాయి. జరుగుమల్లి మండలం కామేపల్లికి చెందిన ఒక యువకుడు బెట్టింగ్ పెట్టి అప్పులు పాలై ఇంట్లో నుంచి వెళ్ళిపోయాడు. సింగరాయకొండలో ఆన్‌లైన్ బెట్టింగ్‌ల ద్వారా క్రికెట్ బుకీల ద్వారా క్రికెట్ బెట్టింగ్‌లు పెట్టి అవి తీర్చలేక రైలు కింద పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ ఐపీఎల్ మ్యాచ్ పుణ్యమా అంటూ కొందరి జీవితాలు అర్ధాంతరంగా ముగిసిపోయే ప్రమాదం ఉంది. పోలీసు అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా ఈ బెట్టింగ్ బుకీల నుంచి తప్పించుకోలేక వ్యసనానికి బానిసలై సులభంగా డబ్బు సంపాదించవచ్చని చాలా మంది బెట్టింగ్‌లకు ఆకర్షితులు అవుతున్నారు. ఐపీఎల్ సీజన్ ప్రారంభం కావడంతో నగరంలో పేరొందిన బుకీలు మాయమయ్యారు. వారిలో కొంత మంది రౌడీషీటర్లు ఉన్నాయి. పోలీసు నిఘా ఎక్కువ కావడంతో వారంతా ఇప్పుడు బెంగుళూరు, హైదరాబాద్, గోవాకు మకాం మార్చి కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఒకప్పుడు బెట్టింగ్ అంటే బోర్డు పెట్టి దానికి చరవాణిలు అనుసంధానం చేసి బెట్టింగ్‌లు నిర్వహించేవారు. ఫోన్లో సమాచారం తీసుకుని పుస్తకాల్లో నమోదు చేసేవారు. చరవాణి నెంబర్లపై నిఘా పెడితే పోలీసులకు దొరికే వారు, తాజాగా బెట్టింగ్ యాప్‌లు వచ్చేశాయి. అందులో గ్రూపులు నిర్వహించుకుని బెట్టింగ్‌లు చేసేవారు.తద్వారా బెట్టింగ్‌లు బుకీలను పట్టుకోవడం కష్టమవుతుంది. ప్రధాన ఒంగోలు, కనిగిరి, సింగరాయ కొండ, కందుకూరు, పామూరు, మార్కాపురం, దర్శి, గిద్దలూరు, పొదిలి, అద్దంకి నియోజకవర్గాల్లో బుకీలు ఉన్నట్లు సమాచారం. బుకీలకు సంబంధాలు ఎక్కువగా చిరువ్యాపారులు అనేక మంది ప్రతి ఓవర్‌కు, ప్రతి బంతికి పందెం కాస్తారు. దాని కోసం యాప్‌లో వెసులుబాటు ఉండటంతో బెట్టింగ్ నిర్వహణ సులభతరం అవుతుంది. ఒకప్పుడు ఏమి ఆధాయం లేని వ్యక్తులు నేడు బుకీలు అవతారమెత్తి కోట్లాది రూపాయలు సంపాదించినట్లు సమాచారం. ఆస్తులు, ఖరీదైన కార్లు, ఇంటి స్థలాలు, భూములు రాయించుకున్నట్లు సమాచారం. క్రికెట్ క్రీడాభిమానులను ఉర్రూతలూగించే ఐపీఎల్ శనివారం ప్రారంభమైంది. రెండు నెలలకు పైగా సాగే ఈ సంగ్రామాన్ని కొందరు వినోదం కోసం చూస్తుంటారు. మరి కొందరు ఆదాయం సంపాదించే వనరుగా భావిస్తారు. బంతి బంతికి బెట్టింగ్ పెట్టి డబ్బు సంపాదించాలన్న అత్యాస పడుతున్నారు. ఈ ఊబిలో



చిక్కుకుని చేసిన అప్పులు తీర్చలేక చివరకు ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సంఘటనలు ఈ జిల్లాలో చోటు చేసుకున్నాయి. ప్రధానంగా యువత బాధితులకు మారుతున్నారు. గతంలో ఐపీఎల్‌కు సంబంధించి పట్టణాల్లో సాగే బెట్టింగ్‌లు నేడు సెల్‌ఫోన్ పుణ్యామా పల్లెలకు పాగింది. కొన్నేళ్ల కిందట అందరూ ఓ చోట కూర్చొని పందెలు కాసేవారు. తరువాత కాలంలో పెద్ద మొత్తంలో బెట్టింగ్‌లు జరిగేటప్పుడు బుకీల పేర్లు వినిపించేవి. ప్రస్తుతం చాలా వరకు ఆన్‌లైన్‌లోనే ఐపీఎల్ మ్యాచ్‌లు బెట్టింగ్‌లు జరుగుతున్నాయి. యువత పలు యాప్‌ల్లో పందెలు కాస్తూ అప్పులు వలయంలో చిక్కుకుంటున్నారు. అప్పులు తీర్చేందుకు ఆస్తులు అమ్మి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. జిల్లాలో కొంత మంది యువకులు బెట్టింగ్ యాప్‌ల మయాలో పడి కుటుంబ సభ్యులకు తెలియకుండా అప్పు చేసి పెట్టుబడులు పెడుతున్నారు. తక్కువ పెట్టుబడికి అధిక మొత్తం వస్తుందని ఆశ పడి ఆన్‌లైన్‌లోని యాప్‌ల ద్వారా బెట్టింగ్‌లు కాస్తున్నారు. ప్రారంభంలో రూపాయికి రూపాయి లాభం రావడంతో క్రమేపి అధిక మొత్తంలో పెట్టుబడి పెడుతున్నారు. ఆన్‌లైన్‌లోనే నగదు బదిలీ చేస్తున్నారు. కొంత కాలం తరువాత నష్టాలు ఎదుర్కొని తాము మోసపోయామని గ్రహించి లబోదిబోమంటున్నారు. పెట్టుబడి సొమ్ము పోవడమే కాకుండా బకాయి ఉన్నట్లు యాప్‌ల బుకీల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ తట్టుకోలేక సతమతమవుతున్నారు. ఈ క్రమంలో పరువు పోతుందన్న ఉద్దేశంతో కొంత మంది ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. యువత ఈజీ మనికి అలవాటు పడటంతో ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. పరువు పోతుందన్న ఉద్దేశంతో ఈ వ్యవహారంపై కొంత మంది పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనుకంజ వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్‌ల భారిన పడకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని జిల్లా వాసులు కోరుతున్నారు. బెట్టింగ్ కేసుల్లో అరెస్టైన నింధితులపై పోలీసులు ఒక కన్నేస్తే కొంత వరకైనా వీటికి అడ్డుకట్ట పడుతుంది. మధ్య వర్తులకు వ్యవహారించే బుకీల కార్యకలాపాలపైన దృష్టి సారించాలి. లోతుగా విచారిస్తే ఒంగోలులో సూత్రదారులెవ్వరో స్పష్టంగా తెలుస్తుంది. అవసరమైన పక్షంలో యాప్ నిర్వాహకులపైన కేసులు నమోదు చేయాలి. కొన్ని రాష్ట్రాల్లో పోలీసులు ప్రస్తుతం ఈ వ్యవహారంపై ఉక్కుపాదం మోపుతున్నారు. బెట్టింగ్‌లు ప్రోత్రహిస్తున్న సామాజిక మాధ్యమాల ప్రభావ సిరుల పైన చర్యలు తీసుకుంటున్నారు. ఇదే విధంగా జిల్లాలోనూ కఠినంగా వ్యవహారించాలి.

**పందెల జోలికి వెళ్లొద్దు: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**

ఐపీఎల్ వినోదాత్మకంగా సాగాలి తప్ప పందెలు జోలికి పోకూడదు. బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలి. ఒ కసారి ఊబిలోకి దిగితే చాలు పైకి రావడం కష్టం. ఇలాంటి యాప్‌ల్లో పందెలు కాస్తే కఠిన చర్యలు తప్పవు. యువత మరింత జాగ్రత్తతో వ్యవహారించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులపై నిఘా ఉంచామన్నారు. బెట్టింగ్‌లకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ముఠాల ఆట కట్టించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్లు సమాచారం ఉంటే 100, 112 నెంబర్లకు కాల్ చేయాలన్నారు. అలాగే 9121102266 నెంబరుకు ఫోన్ చేసి తెలియజేయాలని ఎస్పీ కోరారు.

## మండలి ముచ్చట.. వారికి మోక్షం ఎప్పుడు..?

**ఒంగోలు, ప్రభాతవార్త**

శాసనమండలిలో ఏమి జరుగుతుందో ఎవరికి తెలియడం లేదా. వైసీపీ తరుపున గతంలో మండలిలో చక్రం తిప్పిన నాయకులు తరువాత రాజీనామాలు సమర్పించిన వీటిని ఆమోదించాల్సిన మండలి చైర్మన్ మోసన్‌రాజు ఇప్పటికి వాటిని అమోదించలేదు. దీంతో రాజీనామా చేసిన ఎమ్మెల్సీలు త్రిశంఖస్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే నలుగురు వైసీపీ ఎమ్మెల్సీలు రాజీనామాలు చేశారు. ఇటీవల మరొకరు వైసీపీ ఎమ్మెల్సీ రాజీనామ చేశారు. పదవులు వదులుకుని నాలుగు మాసాలు కూడా దాటింది. అయితే వీరు అటు ఇటు ఎటు కాకుండా పోవడం గమనార్హం. రాజీనామాలు ఆమోదిస్తే వేరే పార్టీలోకి వెళ్లి అక్కడ నామినేటెడ్ పదవులు అయిన దక్కించుకోవాలని వీరు వేచి చూస్తున్నారు. కానీ చైర్మన్ మాత్రం వీటిపై సంతకాలు చేయడం లేదు. పోని సభకు వెళ్లాలి. కాసేపు ఏదో రకంగా సభకు వెళ్లాలని అనుకుంటే అలా కూడా అవకాశం కోల్పోయారు. మీరు మీ పదవులకు రాజీనామాలు చేసినందువల్లన మండలి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అవకాశం లేదని అధికారులు తేల్చి చెప్పన్నారు. దీంతో ప్రస్తుతం వైసీపీకి రాజీనామా చేసిన ఐదుగురు ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, జయమంగళి వెంకటరమణ, మర్రి రాజశేఖర్‌లు గ్యాలరీలకే పరిమితం అవుతున్నారు. ఇదిలా ఉంటే రాజీనామాలు చేసిన వారికి నిర్ణీత సమయంలోగా నిర్ణయం వెలువరించాల్సిన బాధ్యత మండలి




చైర్మన్‌పై ఉన్నప్పటికి అది ఆయన స్వేచ్ఛకు పరిమితమైన వ్యవహారం. దీంతో ఎవరు క్వశ్చన్ చేయాల్సిన అవకాశం లేకుండా పోయింది. అయితే న్యాయ పోరాటం చేయవచ్చు కాని ఆ దిశగా అడుగులు వేస్తే ఇబ్బంది తప్పదన్న ఆలోచనతో వైసీపీకి రాజీనామాలు చేసిన ఎమ్మెల్సీలు ఉన్నారు. మరో వైపు రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు కూడా భర్తీ అవుతున్నాయి. దీంతో మరింత గందరగోళంలో ఉన్నారు. వీరు రాజీనామాలు చేసి ఇతర పార్టీలో చేరిన తిరిగి వారికి ఆయా స్థానాలు దక్కుతాయా దక్కవా అనేది మరో కీలక అంశంగా మారింది. దీంతో వీరంతా త్రిశంఖ స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారు. మరి మున్ముందు ఏమి జరుగుతుందో వేచి చూడాలి.

# వైసిపి ఎంపిపి అభ్యర్థిపై ఎస్సీ,ఎస్టి కేసు నమోదు

- మార్కాపురం జడ్జి ముందు హాజరు
- 14రోజులు రిమాండ్, ఒంగోలు సబ్‌జైలుకు తరలింపు
- ఈనెల 27నే ఎన్నిక






**యర్రగొండపాలెం రూరల్, మార్చి 24 ప్రభాతవార్త**

యర్రగొండపాలెం పోలీసులు వైసిపి ఎంపిపి అభ్యర్ధిని అక్రమంగా అరెస్ట్ చేశారని అతనిపై ఎస్సిఎస్టి అట్రాసిటీ కేసుతోపాటు అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వైసిపి శ్రేణులతో కలిసి పట్టణంలోని పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. మార్కాపురం డిఎస్పి నాగరాజుతో ఈ కేసు విషయమై చర్చలు జరిపారు. అప్పటికే ఫిర్యాదు ఆధారంగా వైసిపి ఎంపిపి అభ్యర్థి ఆళ్ల ఆంజనేయరెడ్డిపై ఎస్సిఎస్టి అట్రాసిటీ కేసుతోపాటు అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసి మార్కాపురం జడ్జి ముందు ప్రవేశపెట్టడంతో జడ్జి 14రోజులు రిమాండ్ విధించారు. దీంతో ఆళ్ల ఆంజనేయరెడ్డిని వచ్చేనెల 4వ తేదీ వరకు రిమాండ్‌లో ఉండాలని జడ్జి ఆదేశాలు ఇవ్వడంతో ఆళ్ల ఆంజనేయ రెడ్డిని ఒంగోలు జిల్లా జైలుకు తరలించారు. త్రిపురాంతకంలో ఈనెల 27న ఎంపిపి ఎన్నిక నాటకీయ పరిణామం మధ్య జరగబోతుంది. వైసిపి ఎంపిపి అభ్యర్థి ఆళ్ల ఆంజనేయరెడ్డి ఎంపిపి కాకుండా ప్రత్యర్ధులు పన్నాగం పన్నారని వైసిపి శ్రేణులు ఆరోపిస్తున్నారు. త్రిపురాంతకం వైసిపి ఎంపిటిసి సుజనకు సంబంధించిన బంధువులను వైసిపి ఎంపిపి అభ్యర్థి ఆళ్ళ ఆంజనేయరెడ్డి కులం పేరుతో దూషించారని, చంపబోయారని యర్రగొండపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో యర్రగొండపాలెం పోలీసులు త్రిపురాంతకం ఎంపిపి అభ్యర్థి ఆళ్ల ఆంజనేయరెడ్డిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించిన విషయం విధితమే. ఈనెల 27న త్రిపురాంతకం ఎంపిపి ఎన్నిక ఉండడంతో ఎంపిపి ఆళ్ల ఆంజనేయ రెడ్డి అరెస్ట్ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఫిర్యాదు ఆధారంగా ఎంపిపి అభ్యర్ధితోపాటు మరో వ్యక్తి సుబ్బారావుపై ఎస్సిఎస్టి అట్రాసిటీ, అటెంప్ట్ మర్డర్ కేసు, నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచెపల్లి శివప్రసాద్ రెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, వైసిపి శ్రేణులు కలిసి యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్‌కు చేరుకోవడంతో కొంత ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. కేసు కేసును విచారిస్తున్న మార్కాపురం డిఎస్పి నాగరాజును వైసిపి ఎమ్మెల్యేలు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్ అట్రాసిటీ కేసు నమోదు విషయంపై చర్చించారు.



**ఎంపిపి ఎన్నికలలో పాల్గొనకుండా టిడిపి నాయకుల కుట్ర : జిల్లా వైసిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి**

యర్రగొండపాలెం వైసిపి ఎంపిపి అభ్యర్థి ఆళ్ల ఆంజనేయరెడ్డి ఎంపిపి ఎన్నికలలో పాల్గొనకుండా ఎస్సై, టిడిపి నాయకులు కుట్ర పన్నారని వైఎస్సార్సీపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. కాబోయే ఎంపిపి ఆంజనేయ రెడ్డిని కావాలనే అరెస్ట్ చేశారని, నిన్న రాత్రి అరెస్ట్ చేసి వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా ఒక టెర్రరిస్టును, ఒక నక్సలైట్ లాగా దాచిపెట్టి అనేకవిధాలుగా ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. ఒక ఎస్సై తన విధులను పూర్తిగా మర్చిపోయి ఒక టిడిపి కార్యకర్తలా పనిచేసి కావాలనే వైసిపి కార్యకర్తలను ఎన్నికలలో పాల్గొనకుండా చేశారని అన్నారు. లీగల్ టీమ్‌తో ముందకు వెళ్ళి బెయిల్‌కు ప్రయత్నాలు చేస్తామని తెలిపారు.

**నాటకీయ పరిణామాలతో ఆంజనేయరెడ్డి అరెస్టు : ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్**

వైసిపి ఎంపిపి అభ్యర్థి ఆళ్ల ఆంజనేయ రెడ్డి అరెస్టు పోలీస్ స్టేషన్ వద్ద నాటకీయ పరిణామాలు అనేకం చోటుచేసుకున్నాయని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఆళ్ళ ఆంజనేయ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి రోజంతా తిప్పడం ఏంటని ఆయన ప్రశ్నించారు. హత్యాయత్నం చేశారు అని చెబుతున్న వ్యక్తి లేకుండగా, పోలీస్ స్టేషన్‌కు రాకుండానే ఏవిధంగా కేసు నమోదు చేస్తారని నిలదీశారు. కేసును విచారణ చేయకుండా సాక్షులు లేకుండా ఒక ఓసి వ్యక్తిపై ఏవిధంగా ఎస్సిఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేస్తారని అన్నారు. త్రిపురాంతకంలో 18 ఎంపిటిసిలు ఉంటే మొత్తం వైసిపికి ఉన్నాయని, తెలుగుదేశం పార్టీ ఏవిధంగా గెలుస్తుందని అన్నారు. ఇటీవలే ఒక ఎంపిటిసికి తాయిళాలు పంచి పచ్చ కండువా కప్పారని, వైసిపి అభ్యర్ధిపైనే కేసు పెడితే భయపడి ఎవరు రారు అని ఇలా పోలీసులను అడ్డుపెట్టుకుని ఒక తప్పుడు సంస్కృతికి తెరలేపారని అన్నారు. యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి రాజకీయంగా దిగజారుడు పనులకు వడిగడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అనేక మందిపై కేసులు పెట్టారని యర్రగొండపాలెంలో గతంలో ఈ విష సంస్కృతి లేనే లేదని అన్నారు. ఎన్నికలలో సామరస్యంగా ఉండేదని ఓటు వేసుకుని అందరూ ప్రశాంతంగా కలిసి ఉండేవారని యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి వచ్చాక చిచ్చులు పెట్టి దుర్మార్గపు రాజకీయాలు చేసి అక్రమ కేసులు పెట్టి ప్రతిఒక్కరిని పోలీసులతో బెదిరిస్తున్నారని అన్నారు. పోలీసులు ఒకరికి మాత్రమే సపోర్ట్ చేస్తున్నారని ప్రజలను రక్షిస్తారా లేదా ఇబ్బందులకు గురిచేస్తారా అనేది ఆలోచన చేసుకోవాలని, లా అండ్ ఆర్డర్ సమస్యలు వస్తే బాధ్యత మీదే ఉంటుందని అన్నారు. ఎస్సిఎస్టిలను దూషించినట్లు మీ దగ్గర ఏమైనా వీడియో ఉందా, చూసినటువంటి వ్యక్తి ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. ఏమీ లేకుండా అడ్డంగా కేసులు కట్టి బెదిరిస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికలు సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత పోలీసులు, ఎలక్షన్ కమీషన్ కలెక్టర్ వారిదన్నారు. వీరందరూ కలిసి సక్రమంగా చేస్తే ఇలాంటివి పునరావృతం కావని అన్నారు. 27వ తేదీన ఈ ఎన్నికలపై నిఘా పెట్టాలని స్వతంత్రంగా వచ్చి ఎన్నికల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## కేజీబీవీలో ప్రవేశానికి విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలి



**అద్దంకి రూరల్ మార్చి 24 ,ప్రభాతవార్త**

సంతమాగులూరు మండలం ఏల్చూరు వద్ద అన్ని వసతులతో కొనసాగుతున్న కస్తూరిబా బాలికల జూనియర్ కళాశాలలో6వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి మరియు ,7,8,9,10 తరగతులతో పాటు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరానికిగాను ఖాళీలు భర్తీకొరకు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ కే. శ్రీలక్ష్మి తెలిపారు. ఈనెల 22 నుండి ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ ఏప్రియల్ 11 వరకు కేజీబీవీ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 6వ తరగతిలో నూతనంగా ప్రవేశాలకు గాను 40 సీట్లుకు, ఇంటర్మీడియట్ ( ఎంపీసీ గ్రూపుకు మాత్రమే) 40 సీట్లు కొరకు ప్రుతతం జరుగుతున్న తరగతులలో ఖాళీలకు 7వతరగతిలో -1, 8వ తరగతిలో -3, 9వ తరంతిలో- 2, 10వ తరగతిలో -4, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో -7 సీట్లు ఖాళీ ఉన్నాయని ఆమె తెలిపారు. ప్రవేశాలలో తల్లి తండ్రులను కోల్పోయిన అనాదబాలికలు, బడి బయట పిల్లలు, పేద విద్యార్దులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బీపీఎల్ బాలికలకు ప్రవేశాలలో ప్రాధాన్యత ఉంటుందని శ్రీలక్ష్మి తెలిపారు.సందేహ నివృత్తికి 9908072726కు ఫోన్‌చేసి తెలుసుకోవచ్చునని ఆమె తెలిపారు.

## ఉత్తమ ల్యాబ్‌టెక్నీషియన్ అవార్డు అందుకున్న వెంకటేశ్వర్లు




**బల్లికురవ, మార్చి24, ప్రభాతవార్త**

ప్రపంచ క్షవ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా గుంటుపల్లి ప్రభుత్వ వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లుకు ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ పురస్కారం దక్కింది. ఈ మేరకు బాపట్లలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సోమవారం జిల్లా వైద్యాధికారి విజయమ్మ ప్రశంసా పత్రాన్ని వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ సాధిక్, జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ గోపినాధ్‌లు పాల్గొన్నారు. అనంతరం గుంటుపల్లిలోని వైద్యశాలలో స్థానిక వైద్యాధికారులు డాక్టర్ రవితేజ, డాక్టర్ రమీజ్, డాక్టర్ భారతి, డాక్టర్ మమత, వైద్య శాల సిబ్బంది అభినందించారు.

## పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం



**సంతనూతలపాడు, మార్చి 24, ప్రభాతవార్త**

ఏప్రిల్ 1వ తేదీన బాపట్ల జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్న నేపధ్యంలో జిల్లాపరిధిలోని తహశీల్దార్లు, ఎంపీడీఓలు తమ శాఖల పరిధిలోనిర్ధిష్టమైన ఆదేశాలు వెలువరిస్తున్నారు.సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కుసుమకుమారి పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో ప్రత్యేకంగా సమావేశయ్యారు. పీ-4 సర్వేపై దిశ నిర్ధేశం చేశారు. పర్చూరు నియోజకవర్గం పెద్దగంజాంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటించనున్నారు.

## పలు కుటుంబాలకు మంత్రి పరామర్శ



**బల్లికురవ, మార్చి 24, ప్రభాతవార్త**

అద్దంకి నియోజకవర్గ పరిధిలో సోమవారం పలు కుటుంబాలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించి ఓదార్చారు. తొలుత కొండమంజులూరు గ్రామంలో చిలుకూరి రంగయ్య ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించగా దశదిన కార్యక్రమం సందర్బంగా హాజరై రంగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముప్పవరం గ్రామంలో ఇటీవలే కూలి పనుల నిమిత్తం పొలం వెళ్తున్న ఆటో ప్రమాదవశాత్తు బోల్తాపడి గాయాలపాలైన చింతల లక్ష్మమ్మ, వల్లపర్ల భారతి, పాలపర్తి సుభాషిణిలను వారి నివాసాలకు వెళ్లి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారిని పరామర్శించారు. అదే విధంగా ప్రమాదంలో మరణించిన షేక్ ఆశ్రీబూన్ ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముప్పవరంలోనే వినుకొండ భాస్కరరావు ఇటీవలే గుండె సమస్యతో మరణించగా సోమవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి భాస్కరరావు మృతి పట్ల సంతాపం తెలిపారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో మంత్రి రవికుమార్ పూజలు



**బల్లికురవ, మార్చి 24, ప్రభాతవార్త**

కొండమంజులూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారిని సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట స్థానిక నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## మండల ప్రజలకు ఎస్సై మహేంద్ర విజ్ఞప్తి



**జరుగుమల్లి, మార్చి 24, ప్రభాతవార్త**

ఈ రోజుల్లో యువత సెల్ ఫోన్‌కు బానిసలుగా మారుతున్నారు. అలాగే సెల్‌ఫోన్‌లో కొన్ని వందల బెట్టింగ్ యాప్స్, లింక్స్ ఉండటం వలన ఈజీమనీ వస్తుందని అపోహపడి వాటిల్లో డబ్బుల్ని ఇన్వెస్ట్ చేస్తూ వారి కష్టార్జితాన్ని వారి తల్లిదండ్రుల కష్టార్జితాన్ని నాశనం చేసుకుంటున్నారు. బెట్టింగ్ యాప్స్‌లో ఎవరు కూడా ఇన్వెస్ట్ చేయకూడదని అలాగే వాటి సమాచారాన్ని దగ్గర్లో ఉన్న పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు. బెట్టింగ్ యాప్‌లలో మొదటగా కొంత నగదు గెలిచినట్లుగా ఇస్తారు. ఆ తర్వాత పెద్ద మొత్తంలో మీ దగ్గర నుంచి కలెక్ట్ చేయడం లేదా బెట్టింగ్‌లో పెట్టే విధంగా చేయడం చేసి మిమ్మల్ని మోసం చేస్తారు. కావున ప్రజలందరూ బెట్టింగ్ యాప్‌లను వాడడం మరియు వాటిలో ఇన్వెస్ట్ చేయడం ప్రమాదకరం అని ఎస్సై బి.మహేంద్ర సూచించారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు పోషన్ భీ పడాయి భీ శిక్షణా కార్యక్రమం



**వెలిగండ్ల, మార్చి 24, ప్రభాతవార్త**

వెలిగండ్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలంలో గల అంగన్‌వాడీ కార్యకర్తలకు సోమవారం నానడు మండల కేంద్రంలో పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి ప్రాజెక్టు సీడీపీఓ పి.సరోజిని పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసీడీఎస్ వెలిగండ్ల సీడీపీఓ సరోజిని మాట్లాడుతూ మహిళా, సంక్షేమ శాఖ అభివృద్ధి మంత్రిత్వ శాఖ పోషణ్ భీ పడాయి భీ కార్యక్రమాన్ని ప్రారంభించారని శిక్షణా కార్యక్రమం నేటి నుండి మూడు దినాలు కొనసాదుతుందని పోషణతో పాటు విద్య బాల్య సంరక్షణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరి సమగ్ర అభివృద్ధిని నిర్ధారించుటకు ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయని అన్నారు. పిల్లలకు సమగ్రమైన పూర్వ ప్రాధమిక విద్యను ప్రోత్సహించడం, అభివృద్ధికి తగిన బోధనా పద్ధతులను ఉపయోగించడం ఆరోగ్యం, పోషకాహార సేవలతో దృష్టిపెట్టడం గురించివివరించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ విజయలక్ష్మి, సుమతి, కృపావరం,పద్మజ, శామ్యూల్ గెర్షోమ్, రసూల్ పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు



**పెద్దదోర్నాల, మార్చి 24, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పెద్దదోర్నాలలో పదో తరగతి పరీక్షలు జరిగే మూడు పరీక్ష కేంద్రాలలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ కూడా విధించారు. ఎస్సై వి.మహేష్ చేపట్టిన భద్రతా చర్యల వలన పరీక్షా కేంద్రాల వద్దకు జనం అలజడి లేదు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. సోమవారం ఎస్సై వి.మహేష్ ఎంఈఓ-2 కొండలరావు పరీక్ష కేంద్రాల బయట పర్యవేక్షించారు. అలాగే పెద్దదోర్నాల మండల తహశీల్దార్ కిన్నెర శాంతి కూడా సోమవారం పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఏది ఏమైనప్పటికి పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతుండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## రైతులు అవసరానికి మించి ఎరువులు వాడొద్దు

### - వ్యవసాయ శాఖ ఏడిఏ బాలాజీ నాయక్



**రాచర్ల, మార్చి 24, ప్రభాతవార్త**

రైతులు తమ పంట పొలాలకు అవసరానికి మించి ఎరువులు వాడొద్దని గిద్దలూరు వ్యవసాయ సహాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని ఆరవీటికోట గ్రామంలో రైతు సేవా కేంద్రం నందు మట్టి పరీక్ష మరియు ఎరువుల వాడకంపై ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధిక రసాయన ఎరువులు వాడడం వలన భూ భౌతిక లక్షణాలు దెబ్బతిని భూమి సారం తగ్గుతుందని తద్వారా రైతులకు ఆశించిన స్థాయిలో పంటలు సాగు కావని అన్నారు. ముఖ్యంగా పొలాల్లో మట్టి నమూనా తీసి పరీక్ష చేస్తే పొలంలో ఏఏ పోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయనేది తెలుస్తుందని దానికి అనుగుణంగా ఎరువులు వాడవచ్చని అలా చేయడం వలన ఖర్చు తగ్గడమే కాకుండా పండించే పంటల్లో అధిక దిగుబడి సాధించవచ్చని అన్నారు. ఈ విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, రైతులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని అధికారులు చెప్పే విషయాలపై దృష్టిసారించాలని తద్వారా పంటలు సాగు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ సిబ్బందికి మట్టి నమూనాల సేకరణ గురించి తెలియజేసి మట్టి నమూనాలు సేకరించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సాంకేతిక వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహబూబ్ బాషా, రాచర్ల వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ రఫిక్, గ్రామ వ్యవసాయ సహాయకులు బి మధుసూధన్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా.. ముఖ్యమంత్రి సహాయనిధి..

### - ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, మార్చి 24, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసానిస్తుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సలకు ఇబ్బంది పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 4వ విడతలో సుమారు రూ.23,89,836లు మంజూరయ్యాయని తెలిపారు. పేద ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చినా ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా తనకు తెలియజేస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చేస్తానన్నారు. పేదల ఆరోగ్యానికే ఎన్డీయే కూటమి మొదటి ప్రాధాన్యతనిస్తుందని ఎవరు అధైర్య పడొద్దని, ఎన్డీయే ప్రభుత్వం చేసిన మంచిని ప్రతిఒక్కరు గుర్తు ఉంచుకోవాలని, పేదలకు మేలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పంచాయితీ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ భానుకుమార్ రెడ్డిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**రాచర్ల, మార్చి 24, ప్రభాతవార్త**

మండలంలోని అనుములవీడు ప్రాధమిక వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ భాను కుమార్ రెడ్డిపై ఎస్సి ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు రాచర్ల ఏఎస్సై వై ఆదిశేషయ్య సోమవారం తెలిపారు. డాక్టర్ భానుకుమార్ రెడ్డి విధులు నిర్వహించే విషయంలో సమయపాలన పాటించడం లేదని, విధులకు సరిగ్గా హాజరు కావడం లేదని, స్థానిక వైద్యసిబ్బందిని అడగడంతోపాటు ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని, దీంతో ఆగ్రహించిన వైద్యాధికారి నువ్వు ఎవడు నన్ను ప్రశ్నించడానికి అంటూ చరవాణి ద్వారా తనకు ఫోన్ చేసి నానా రకాలుగా దుర్భాషలాడాడని సంజయ్ ఫిర్యాదు చేయడంతో అతని ఫిర్యాదు మేరకు డాక్టర్ భానుకుమార్ రెడ్డిపై ఎస్సి,ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేశామని ఏఎస్సై వై ఆదిశేషయ్య తెలిపారు.

## క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ



**మార్కాపురం, మార్చి 24, ప్రభాతవార్త**

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ఓ పద్మావతి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ పద్మావతి మాట్లాడుతూ అధిక అలసటతో పాటు రెండు వారాల పాటు దగ్గు జ్వరం, ఛాతిలో నొప్పి, బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. క్షయ వ్యాధి గ్రస్తులకు ప్రత్యేక విభాగం కల్పించి ప్రభుత్వం ఉచిత మందులు తదితర సౌకర్యాలు కల్పించడం జరిగిందని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు శ్రావణ్, శివారెడ్డి, గోవిందరాజులు, ఆవులయ్య, నాగేంద్రరెడ్డి, లక్ష్మిరెడ్డి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ విద్య కీలకం



**పొన్నలూరు, మార్చి 24, ప్రభాతవార్త**

మండలంలోని ముండ్లమూరివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రీ స్కూల్ బలోపేతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ విద్య చిన్నారులకు ఎంతో కీలకమైందని ఆమె అన్నారు. చిన్నారులకు ఆట పాటల ద్వారా విద్యాబోధన, విద్యార్థుల సామర్థ్యాలను పెంచేలా బోధన చేయాలని, పౌష్టికాహారంతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు ప్రభుత్వం చేపట్టిన జ్ఞాన జ్యోతిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వారం రోజుల పాటు శిక్షణ కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.సుచరిత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఎస్సై మాధవరావు



**హనుమంతునిపాడు, మార్చి 24, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హనుమంతునిపాడు జడ్పీ హైస్కూల్లో పదో తరగతి పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాన్ని ఎస్సై మాధవరావు సందర్శించి విద్యార్థిలకి ఎటువంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఇబ్బంది పాల్గొన్నారు.

## హైర్ బస్ డ్రైవర్లకు ఆర్టీసీ అవుట్‌సోర్సింగ్‌లో అవకాశం కల్పించాలి



**మార్కాపురం, మార్చి 24, ప్రభాతవార్త**

హైర్ బస్ డ్రైవర్లకు ఆర్టీసీ అవుట్ సోర్సింగ్ ఎంపిక సమయంలో అవకాశం కల్పించాలని హైర్ బస్ డ్రవర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ దివాన్ ఖాన్, మండ్ల వెంకటేష్‌లు కోరారు. సోమవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. హైర్ బస్ డ్రైవర్స్ వర్కర్స్ అందరూ కలిసి ఒక అసోసియేషన్‌గా ఏర్పడి ఆర్టీసీ డ్రైవర్లకు సహాయపడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం హైర్ బస్ డ్రైవర్లగా విధులు నిర్వర్తిస్తే అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు సేవలు అందిస్తున్నామని, ఆర్టీసీ సంస్థలో ఔట్ సోర్సింగ్ విధానంలో అవకాశాలు వస్తే హైర్ బస్ డ్రైవర్లకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు బి.కాశీరామ్ సింగ్, గౌరవ సలహాదారులు పి.షఫీ ఉల్లాఖాన్, రాజశేఖర్, మల్లిఖార్జున్ కరీం భాషా తదితరులు పాల్గొన్నారు.

# లారీ, ట్రాక్టర్ ఢీ.. ఒకరు మృతి

**మద్దిపాడు, మార్చి24, ప్రభాతవార్త**

మండల పరిధిలో పొట్టు ట్రాక్టర్, లారీ ఢీకొని ఒకరు మృతి చెందగా ఇరువురికి గాయాలైన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాళ్లూరు మండలం శివరాంపురం కు చెందిన రైతు నారీ పెద్ది శ్రీను శనగపొట్టు కోసం ఉప్పలపాటి వెంకటేశ్వర్లు ట్రాక్టర్‌తో కంచర్ల శ్రీను గంగయ్యలతో కలిసి ఇంకొల్లులో శనగ పొట్టు లోడు చేసుకున్నారు. తిరుగు ప్రయాణంలో క్రమంలో మండల పరిధిలోని గుండ్లాపల్లి అండర్ పాస్ బ్రిడ్జి వద్ద రాంగ్ రూట్‌లోకి ప్రవేశించి వెల్లంపల్లి వైపు శనగ పొట్టు ట్రాక్టర్ వస్తుంద.ఇ రఘురాం పైపుల మిల్లు ఎదురుగా రాగానే ఒంగోలు నుంచి మేదరమెట్ల వైపు వెళ్తున్న కంటైనర్ లారీ ఢీకొనడంతో ట్రాక్టర్‌పై ఉన్న నలుగురికి, లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని 108 వాహనం ద్వారా వైద్యం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ మీద ఉన్న కంచర్ల శ్రీనుకు తీవ్రంగా గాయపడడంతో ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానిక ఎస్సై బి.శివరామయ్య తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## జామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

### - రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి

**మద్దిపాడు, మార్చి24, ప్రభాతవార్త**

జామాయిల్ కర్ర కొనుగోలు విషయంలో పాత పద్దతుల అనుసరించాలని సామాజిక వన రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి డిమాండ్ చేశారు. అటవీశాఖ ఆధ్వర్యంలో పెంచిన జామాయిల్ కర్ర వేలం పాటలు గత నెల అనగా 23 అక్టోబర్‌లో నెలలో నెల్లూరు డివిజన్ వారు ఆర్సీ నెంబరు 1898/2020/ఎఫ్ 3 పరిధిలోని గుంటూరు మరియు పల్నాడు జిల్లాలో వేలం పాట జనవరి 18వ తేదీన నిర్వహిస్తున్నట్లుగా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది. అదే క్రమంలో డిపార్టుమెంట్ ఆఫ్ ఆడిటేట్ ఎడ్యుకేషన్ వారు ఆర్సీ నెంబర్ ఈఎస్సీ 09-13026/3/2024 ఏడీఐ డిఓఏ ఈ టెండర్ నోటీసు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం మార్కెట్లో జామాయిల్ టన్ను కర్ర ఖర్చులు పోను నికర మొత్తం 7500రైలకు అందుతుంది ఇంతకన్నా తక్కువ పాట ఖరారు అయినట్లయితే రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం జరగకుండా కాకుండా మార్కెట్లో ధర తగ్గితే రైతులకు కూడా నష్టం జరిగే పరిస్థితులో ఉన్నాయని ఆయనఅ న్నారు. అటవీశాఖ అధికారులు ఈవిషయాన్ని గమనించి అటు ప్రభుత్వానికి ఇటు రైతులకు నష్టం జరగకుండా పాటను నిర్వహించాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలోనే కర్ర అమ్మకాలు పాత విధానాన్ని పునరుద్దరించి రైతులకు నష్టం జరగకుండా కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఒక ప్రకటనలో సామాజిక వన రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి డిమాండ్ చేశారు.

## అంగన్‌వాడీ ద్వారా పిల్లలకు గర్భిణీలకు పోషకాహారం అందజేత

### - సీడీపీఓ ఇవాంజిలిన్



**మద్దిపాడు, మార్చి24, ప్రభాతవార్త**

ప్రభుత్వం అంగన్‌వాడీ పిల్లలకు గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందిస్తుందని మద్దిపాడు ప్రాజెక్టు సీడీపీఓ ఆర్.ఇవాంజిలిన్ అన్నారు. సోమవారం గుండ్లాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ ఆర్.ఇవాంజిలిన్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందజేస్తారన్నారు. పిల్లల భవిష్యత్తు బంగారు బాటలు వేసుకోవచ్చన్నారు. చిన్నారులు ఎత్తు బరువులు కొలతలు వేస్తారన్నారు. గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యోగివేమన రెడ్ల సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**కంభం రూరల్, మార్చి 24 ,ప్రభాతవార్త**

కంభం పట్టణం కందులాపురం సెంటర్లో యోగి వేమన రెడ్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మజ్జిగ, మంచినీటి వితరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశ్రాంత ఉపాధ్యాయుడు ఆంజనేయ రెడ్డి మరియు సంఘం అధ్యక్షులు జొన్నకూటి వెంకట రామిరెడ్డిలు పాల్గొని మజ్జిగ, మంచినీటి వితరణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పి పరమేశ్వరరెడ్డి, ఎం శ్రీనివాసరెడ్డి, ఎస్ రంగారెడ్డి, పెద్దిరెడ్డి, సంఘం సభ్యులు జి గోపాల్‌రెడ్డి, పి నారాయణ రెడ్డి, జి చెన్నారెడ్డి, సాంబశివారెడ్డి, ఎం రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పసుపు పంటను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారిణి విష్ణుప్రియ



**గిద్దలూరు, మార్చి 24, ప్రభాతవార్త**

మండలంలోని బురుజుపల్లి గ్రామంలో పసుపు పంటను ఉద్యాన శాఖ అధికారిణి విష్ణుప్రియ పరిశీలించారు. ప్రస్తుతం పసుపు పంట కోత దశలో ఉన్నందున పసుపు త్రవ్వటం మరియు ఉడికించి ఎండబెట్టే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ పసుపు పంట విత్తిన సుమారు 210-270రోజులకు త్రవ్వకానికి వస్తుందని తెలిపారు. పసుపు మొక్కలు బాగా ఎండి నేలపై వాలిపోయినప్పుడు పంట కోతకు సిద్దమైన్లు గుర్తిస్తామని అన్నారు. పంటను త్రవ్వే రెండు రోజుల ముందు ఆకులు, కాండాలను భూమట్టానికి కోసి వేయాలని తర్వాత తేలికగా నీరు పెట్టి రెండు రోజుల తర్వాత దుంపల త్రవ్వకం ప్రారంభించాలన్నారు. దుంపల త్రవ్విన తర్వాత వాటికి అంటి ఉన్నటువంటి మట్టిని తొలగించి శుభ్రపరచాలని తెలిపారు. త్రవ్వి తీసిన రెండు నుంచి ఏడు రోజుల లోపల ఉడకపెట్టిన యెడల పసుపు నాణ్యత చెడిపోకుండా ఉంటుందని ఆమె తెలిపారు. పొలం నుంచి తీసిన కొమ్ములను ఉడికించి ఆరబెట్టడం ఆలస్యం అయితే నాణ్యత తగ్గుతుందని, దుంపలను మరియు కొమ్ములను వేరువేరుగా ఉడకబెట్టాలని సూచించారు. పసుపు ఉడికించే బానెలో దుంపలు, కొమ్ములు మునిగే వరకు నీరు పోసి సమంగా మంటపెట్టాలని, 45నుంచి 60నిమిషాలకు తెల్లటి నురుగు పొంగు దానితోపాటు పసుపుతో కూడిన మంచి వాసన పొగలు వస్తాయని తెలిపారు. ఆ దశలో పసుపును బయటకు తీయాలని సూచించారు. తక్కువ ఉడికితే ఎండిన తర్వాత కొమ్ములులలోని గర్భంలో తొర్రలా ఏర్పడుతుంది. ఎక్కువ ఉడికిస్తే ఆరిన తర్వాత కొమ్ము రంగు తగ్గి ఆకారం కోల్పోతుందని సూచించారు. పసుపును ఉడికించేందుకు వాడే నీరు శుభ్రంగా ఉండాలని ఉప్పు నీరు వాడకూడదని తెలిపారు. ఎండిన పుసుపు దుంపలు, కొమ్ములు గరుకుగా పొలుసులు చిన్నచిన్న వేళ్ళు కలిగి ఆకర్షణీయంగా ఉండవు కాబట్టి వాటిని పాలిషింగ్ చేయాలని తెలిపారు. ఎండు పసుపును పాలిపింగ్ చేయడానికి దుంపలను కొమ్ములను గట్టి ఉపరితలం మీద రుద్దడం కానీ లేదా గోనిసంచిలో చుట్టి కాళ్ళతో రుద్దటం కానీ చేయాలి. ఆఖరి దశలో మెరుగుపెట్టినప్పుడు పుసుపు పొడిని నీళ్ళలో కలిపి కొమ్ములపై చిలకరించితే ఆకర్షణీయంగా తయారవుతాయని సూచించారు. ఈ కార్యక్రమలో రైతులు మరియు రైతు సేవా కేంద్రం సిబ్బంది కిరణ్మయి పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన సిఐ సురేష్



**గిద్దలూరు, మార్చి 24 ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం వద్ద ఆయన భద్రత ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని, పరీక్షా కేంద్రంలోకి ఇతరులను అనుమంతిచరాదని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తున్న యెడల వారిని అదుపులోకి తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ప్రశాంతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సిబ్బంది కృషిచేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు తదితరులు ఉన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

దొనకొండ,మార్చి 24,(ప్రభాతవార్త
దొనకొండ మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని దొనకొండ మండల అభివృద్ధికారిణి శ్రీదేవి తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామ పంచాతీలకు చెందిన సర్పంచ్‌లు ,ఎంపీటీసీలు విధిగా హాజరుకావాలని ఆమె కోరారు.మండలంలోని అన్ని ప్రభుత్వకార్యాలయ శాఖలకు చెందిన అధికారులు పూర్తి సమాచారంతో హాజరై ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు అడిగిన సమస్యలపై ఆయా శాఖాధికారులు వివరణ ఇచ్చే విధంగా పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆమె కోరారు.

### పోతిరెడ్డి సుధీర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా

# విద్యార్థులకు బ్యాగ్‌లు, వాటర్‌బాటిల్స్ బహుకరణ



హనుమంతునిపాడు, మార్చి 24, ప్రభాతవార్త
కి.శే పోతిరెడ్డి సుధీర్‌రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా పెద్ద ముప్పళ్ళపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వారి సతీమణి సంధ్యారాణి వారి కుమారులు సాత్విక్‌రెడ్డి, శ్రీయాన్‌రెడ్డిలు పాఠశాల విద్యార్థులకు బ్యాగ్‌లు, వాటర్ బాటిల్స్ అందించారు. అనంతరం స్వర్గీయ సుధీర్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు మాలకొండారెడ్డి, ఈశ్వరమ్మలు కూల్‌డ్రింక్స్ అందజేశారు. ఇదే విధంగా ప్రతి సంవత్సరం విద్యార్థులకు పలకలు, పెన్నులు, నోట్ బుక్స్, ప్లేట్లు, గ్లాసులు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.వెంకటేశ్వర్‌రెడ్డి, సీఆర్పీ బాదుల్లా, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ బీ ఫడాయిభీ

### - రెండవ బ్యాచ్‌కు 3 రోజుల శిక్షణ



యర్రగొండపాలెం,మార్చి24,(ప్రభాతవార్త
అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ భీ ఫడాయిభీ శిక్షణ కార్యక్రమ కార్యక్రమాలు రెంవ బ్యాచ్‌కు 24,25,26 తేదిల నుండి 3రోజులు నిర్వహించడం జరుగుతుందని యర్రగొండపాలెం ప్రాజెక్టు సిడిపిఓ యం.పద్మవతి తెలిపారు. య ర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు సోమవారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ హాజరైనారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండవ బ్యాచ్ 99 అంగన్‌వాడీ కార్యకర్తలు హాజరైనారు. పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నవచేతన(0-3సం)మరియు ఆదార్ శిల కార్యక్రమాలు భారతదేశంలోని అన్ని అంగన్వాడీ కేంద్రంలో ఒకే విధంగా ఒకే రకమైన విధి విధానాలను అమలు చేస్తుంది.భారతేశంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆట ఆధారిత అభ్యాసన ద్వారా ప్రాంతీయతకు అనుగుణంగా ఖర్చు లేకుండ తక్వ ఖర్చుతో మెటీరియల్ తయారు చేసి పిల్లలకు విద్యను అందించడం ద్వారా పిల్లల్లో సమగ్ర అభివృద్ధి లేదా సర్వతోముఖ అభివృద్ధిని పెంపొందించడానికి పోషన్ బి ఫడాయిభీ శిక్షణ కార్యక్రమం ముఖ్యఉద్యేశంఅన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు ఎ.పద్మ,కె.వెంకట సుబ్బమ్మ,ఎన్.శివలక్ష్మి, ఎం.హైమవతి,డి.మరియకుమారి అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తోటల పెంపకంపై శిక్షణ కార్యక్రమం



యర్రగొండపాలెం,మార్చి24,(ప్రభాతవార్త
పట్టణంలోని రైతు సేవా కేంద్రం నందు సోమవారం యర్రగొండపాలెం సబ్‌డివిజన్ పరిదిలోని నాలుగు మండలాల రైతు సేవ కేంద్ర సిబ్బందికి మరియు వ్యవసాయ అధికారులకుశిక్షణ కార్యక్రమం నిర్వాహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమానికి కె.నిరజ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా డిటిసి డిఆర్‌సి ఎన్ రామ్మెహన్ హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపోస్టింగ్,పోషక,కిచెన్ గార్డెన్ మిద్దె తోటల పై వ్యవసాయ అధికారులు ముందుగా తెలుసుకోని తరువాత రైతులకు అవగాహన చేయవసిన అవసరం ఎంతైన ఉందని ఆయన అన్నారు.వ్యవసాయ అధికారులు వివిధ రకాల కంపోస్టు పిట్లు తయారీ గురించి,మిద్దె తోటలు మరియు ప్రతి తోటలు పెంపకంలో తీసుకోవాసిన జాగ్రత్తలను ఆయన వివరించారు.రైతు సేవ కేంద్ర సిబ్బంది ఈ శిక్షణ కార్యక్రమంలో పూర్తి సమాచారాన్ని తెలుసుకోని వారి సందేహాలను కూడా నివృత్తి చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్‌సి ఎడిఏ జే వెంకట్రావు,డిఆర్సి వ్యవసాయ అధికారులు వి.వెంకట శేషమ్మ,ఏ శైలజరాణి,ఉద్యాన వనరులశాఖ అధికారి పి.ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌సి బాలికల జూనియర్ కళాశాల హాస్టల్ భవనానికి స్థల పరిశీలన

యర్రగొండపాలెం,మార్చి24,(ప్రభాతవార్త
యర్రగొండపాలెం పట్టణంలోని ఎస్‌సి బాలికల జూనియర్ కళాశాల బాలికలకు సోంత హాస్టల్ భవనం లేక చాల కాలంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఇటివల యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగినది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో 6కోట్లు నిధులు మంజూరు కావడంతో సోమవారం గూడూరి ఎరిక్షన్‌బాబు తెలుగుదేశంపార్టీ నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించడం జరిగింది.

# ఎన్.ఎస్.ఎస్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు

### - ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి

ఒంగోలు-(ప్రభాతవార్త
జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు గణనీయంగా పెంపొందుతాయని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి అన్నారు. స్థానిక ఏ.కే.యూ సమావేశపు హాలు నందు సోమవారం ఉదయం వికసిత్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా జరిగిన ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ సర్టిఫికేట్లు ఉన్నత చదువులకు ఎంపికలోనూ, ఉన్నత స్థాయి ఉద్యోగాల నియామకం లోనూ ఎంతగానో ఉపయోగ పడతాయని విద్యార్థులకు సూచించారు. ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ ఏ వృత్తినైనా నిబద్ధతతో చేసినప్పుడే సత్ఫలితాలు వస్తాయని అందుకోసం ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధిలో భాగంగా నిబద్ధతతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.వికసిత్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా ఇటీవల ఒంగోలు నందు ఏ.కే.యూ, ఇతర డిగ్రీ కళాశాలల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు బాధ్యతతో పనిచేసి నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి మంచి పేరు, ప్రఖ్యాతులు తీసుకొని వచ్చారని అన్నారు. ప్రతి ఒక్కరూ జీవితం గురించి బాగా ఆలోచించి నిర్ణయం తీసుకున్నప్పుడే భవిష్యత్ బంగారుమయం అవుతుందని ప్రొఫెసర్ మూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులలో సేవా గుణాన్ని, సేవా తత్పరతను పెంపొందించడానికి ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడుతాయని అన్నారు. సమాజాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాల్సి ఉందని, నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సమాజాభివృద్ధి కోసం ప్రత్యేక క్యాంపుల ద్వారా పాటు పడుతున్న ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లకు ప్రతి ఒక్కరూ చేయూత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితురాలుగా హాజరైన వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాల ద్వారా జట్టు సభ్యులలో ఐకమత్యం, సోదర భావం, సేవాగుణం వంటి మంచి లక్షణాలు అలవడు తాయని ఆమె పేర్కొన్నారు. 1977లో దివిసీమ ఉప్పెన సమయంలో ప్రభుత్వం కళాశాలల తరుపున నిర్వహించిన సేవా కార్యక్రమాలలో తాను ఒక ఎన్.ఎస్.ఎస్ వాలెంటీరుగా పనిచేయడం జరిగిందని ప్రొఫెసర్ నిర్మలా మణి తన కాలేజీ చదువుల నాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. అనంతరం వి.సి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్షప్రీతందేవ్ కుమార్ తదితరుల చేతుల మీదుగా విద్యార్థులకు ఎన్.ఎస్.ఎస్. సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ విభాగం తరుపున సమన్వయ కర్త డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సోషల్ వర్క్ విభాగం హెడ్ డాక్టర్ పిల్లి వెంకటరావు, ఇంజనీరింగ్ విభాగం ఇన్చార్జి డాక్టర్ ఆర్ శ్రీనివాస్,ఎస్.ఎస్.ఎన్ డిగ్రీ కళాశాల ఎస్.ఎస్.ఎన్ ప్రోగ్రాం ఆఫీసర్ టి.రాజేంద్ర,పలు డిగ్రీ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.




# పెద్దారికట్ల పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ మృతికి సంతాపం



కొనకనమిట్ల, మార్చి 24, ప్రభాతవార్త
మండలంలోని పెద్దారికట్ల పంచాయతీ కార్యదర్శి పొదిలి ప్రసాద్ అకాల మృతికి మండల పంచాయతీ కార్యదర్శులు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కొనకనమిట్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడతూ పలు పంచాయతీలలో కార్యదర్శిగా పని చేసే ప్రజల మన్ననల్ని పొందారని, ఆయన సేవలను కొనియాడారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొద్దిసేపు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులుఎం.నరసింహారావు, పిచ్చయ్య బాబు, వి.బ్రహ్మానాయుడు, జి.బాబు, కాశీం వలి, ఉదయ భాస్కర్, సుగంధర్, కృష్ణపలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్‌ల ద్వారా కందులు, శనగలు కొనుగోలు కేంద్రాలు

కొనకనమిట్ల, మార్చి 24, ప్రభాతవార్త
మండలంలో ఖరీఫ్, రబీ సీజన్లో సాగు చేసిన కంది, శనగలను అమ్ముకునేందుకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి కే.ప్రసన్న రంగ లక్ష్మి తెలిపారు. కందులు క్వింటా మద్దతు ధర రూ.7550లు, శనగలు మద్దతు ధర రూ.5650లు నిర్ణయించడం జరిగిందన్నారు. మద్దతు ధరలకు అమ్ముకోవాల్సిన రైతులు తమతమ గ్రామాలరైతు సేవా కేంద్రాలలో సీఎం యాప్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ



కొనకనిమట్ల, మార్చి 24, ప్రభాతవార్త
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ సోమవారం నిర్వహించారు. వైద్యాధికారి ఎస్పీ బాలయ్య మాట్లాడుతూ క్షయ వ్యాధి రాకుండా జాగ్రత్తలు అవసరమన్నారు. పోషకాహారం విధిగా తీసుకోవాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వ్యక్తులకు చికిత్స అయ్యేంత వరకు నెలకు రూ.1000లు పారితోషికం అందించడం జరుగుతుందన్నారు.వివిధసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రతాప్‌రెడ్డి, పీహెచ్‌ఎన్ శైలజ, సిహెచ్‌ఓ మస్తానమ్మ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే

### - డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహిస్తున్న ఎస్సై



హనుమంతునిపాడు, మార్చి24, ప్రభాతవార్త
మద్యం తాగి వాహనం నడిపితే జైలుకు పంపిస్తామని ఎస్సై కే.మాధవరావు వాహనదారు లను హెచ్చరించారు. మండల పరిధిలోని కనిగిరి-వేములపాడు అడ్డరోడ్డు నందు సోమవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ లేని వాహనాలకు జరిమానాలతో పాటు చర్యలు తప్పవన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ్ బి పడాయి బి శిక్షణా కార్యక్రమం



జరుగుమల్లి, మార్చి24, ప్రభాతవార్త
మండల కేంద్రమైన జరుగుమల్లిలో సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు పోషణ్ బి పడాబి మూడు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సీడీపీఓ మల్లేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నవచేతన 0-3 సంవత్సరాలు, ఆధార్ శిలా కార్యక్రమాలు భారతదేశంలోనే అన్ని అంగన్‌వాడీ కేంద్రంలో నమోదైన మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆట ఆధారిత అభ్యాసన ద్వారా ప్రాంతీయ తాకు అనుగుణంగా ఖర్చు లేకుండా తక్కువ ఖర్చుతో మెటీరియల్ తయారు చేసి పిల్లలకు విద్యను అందించడం ద్వారా పిల్లలకు సమగ్ర అభివృద్ధి లేదా సర్వతోముఖాభివృద్ధిని పెంపొందించడానికి పోషణ్ బి పడాబి శిక్షణ కార్యాక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమానికి సూపర్‌వైజర్ పి.భారతి, ఎల్.విజయలక్ష్మి, మండలంలోని అన్ని గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీలో మే 7న ఐసెట్..

### - ఏప్రిల్ 9 వరకు దరఖాస్తుల స్వీకరణ

దొనకొండ,మార్చి 24,(ప్రభాతవార్త
ఏపీ రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన ఐసెట్ 2025 నోటిఫికేషన్ విడుదలైంది. దీనికి ఏప్రిల్ 9 వరకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సెట్ కన్వీనర్ ఆచార్య ఎం.శశి ఒ ప్రకటనలో తెలిపారు. మే 7న పరీక్ష ఉంటుందని, అదే నెల 2 నుంచి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు సంబంధిత వెబ్సైట్ను సంప్రదించాలని సూచించారు.

# విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కారాలు



ఒంగోలు కల్చరల్,మార్చి 24,(ప్రభాతవార్త
ప్రకాశం జిల్లా నుండి అర్చక పురోహిత రంగాల వారికి ఉగాది పురస్కారాలు ఒంగోలు కల్చరల్ మార్చి 24 (ప్రభాతవార్త) విశ్వ జ్యోతిష్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల సంబంధించి వైదిక జ్యోతిష్య సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం విజయవాడ రైల్వే స్టేషన్ దగ్గర గోల్డెన్ వే హోటల్ లో ప్రకాశం జిల్లా నుండి సనాతన ధర్మం,జ్యోతిష వాస్తు పురోహిత దేవాలయాలలో అర్చక రంగాల లో ఉన్నవారికి మరియు పండిత సత్కార గ్రహీతలకు విశ్వావసు నామ సంవత్సర (2025) ఉగాది పురస్కారాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఉపన్యాసకులుగా పుచ్చా శ్రీనివాసరావు, జ్యోతిష విశారద గ్రంథ రచయిత పాలపర్తి శ్రీకాంత్ శర్మ, శతాధిక గ్రంథ సంకలన కర్త ఆదిపూడి శివ సాయి రామ్, కంచి కామకోటి సర్వజ్ఞ పీఠ ఆస్థాన సిద్ధాంతి విజయ సుబ్రహ్మణ్యం సిద్ధాంతి, వైదిక జ్యోతిష వాస్తు సనాతన ధర్మం గురించి వివరించారు.

# 678 పొగాకు చెక్కులకు విక్రయాలు

సంతనూతలపాడు ,మార్చి24, ప్రభాతవార్త
సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట పరిధిలోని ఒంగోలు ఒకటో పొగాకు వేలం కేంద్రంలో సోమవారం జరిగిన వేలంలో 678 బేళ్ళకు విక్రయాలు జరిగాయి. కందులూరు క్లష్టర్ పరిధిలో 815 పొగాకుచెక్కులను వేలానికి అనుమతించారు. వీటిలో 137 పొగాకు బేళ్ళను వివిధ కారణాలచే తిరస్కరించారు. పొగాకు కిలో ఒక్కొంటికి అత్యధిక ధర రూ.280 లభించాయి. కనిష్ట ధర రూ.250 పలికాయి. సరాసరి ధర రూ.271.12 పైసలు లభించాయి. వేలంలో 15 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. వేలాన్ని నిర్వహణ అధికారి ఎం.రవికాంత్ పర్యవేక్షించారు.

# చెత్త నుండి సంపద తయారీకి నడుం బిగించండి



సంతనూతలపాడు, మార్చి 24, ప్రభాతవార్త
గ్రామాల్లో శానిటేషన్ పట్ల కార్యదర్శులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ జిల్లా రిసోర్స్ పర్సన్ పి.చక్రధరరావు పేర్కొన్నారు. సంతనూతలపాడులో గల ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రంలో మూడో రోజు శిక్షణలో భాగంగా సోమవారం నాడు చెత్త నుండి సంపద తయారీపై నాగులుప్పలపాడు మండల స్థాయి కార్యదర్శులు, క్లాప్ మిత్రల శిక్షణ తరగతులు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు ఈవోపీఆర్డీ ఎం.రమణమ్మ అధ్యక్షత వహించగా, సంతనూతలపాడు మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్ పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం శానిటేషన్ సమర్ధవంతంగా నిర్వహించేందుకు కార్యదర్శులు తమతమ గ్రామాల్లో శానిటేషన్ పై పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయ శిక్షణా కార్యక్రమంలో పలువురు అధికారులు వెల్లడించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ముఖ్యంగా గ్రామాల్లో తాగునీరు, శానిటేషన్, స్ట్రీట్ లైట్స్ నిర్వహణ సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. తడి చెత్త నుండి వచ్చే కంపోస్టు సంపద ద్వారా గ్రామ పంచాయతీల ఆదాయాలనుపెంపొందించుకోవాలన్నారు. కార్యదర్శులుఈ యొక్క శిక్షనను సద్వినియోగపరుచుకోవాలని ఈవోపీఆర్డీ రమణమ్మ కోరారు. తడి చెత్త, పొడి చెత్తలను క్లాప్ మిత్రాలు సేకరించి ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాలకు వాటిని తరలించాలని ఈ సందర్భంగా వారు కోరారు. చెత్త నుండి సంపద తయారీకి కృషి చేయాలని తెలిపారు .25న మద్దిపాడు మండలం కార్యదర్శులు, క్లాప్ మిత్రలకు సంతనూతలపాడులోని చెత్త సంపద తయారీ కేంద్రంలో ఆయా కార్యదర్శులు, క్లాప్ మిత్రలకు శిక్షణ తరగతులు జరగనున్నట్లు ఈవోఆర్డీ రమణమ్మ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రిసోర్సు పర్సన్‌గా పి.చక్రధరరావు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో నాగులుప్పలపాడు మండల కార్యదర్శులు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు. శానిటేషన్ నిర్వహణ పట్ల శిక్షణా కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేయించారు.

# పలు పంటలకు ప్రభుత్వం మద్దతు ధరలు

సంతనూతలపాడు ,మార్చి 24, ప్రభాతవార్త
సంతనూతలపాడు మండలంలోని గ్రామాల్లో రైతులు పండించిన కందులు ఒక క్వింటా ధర రూ.7550 రూపాయలు, శనగలు ఒక క్వింటా ధర రూ.5650 రూపాయలు, వరి సాధారణ రకం ఒక క్వింటా ధర రూ.2300, వరి గ్రేడ్ ఏ రకం రూ.2320 రూపాయలకు పంటలకు ప్రభుత్వం మద్దతు ధరలకు కొనుగోలు చేస్తుందని సంతనూతలపాడు మండల వ్యవసాయ అధికారిణి పి.పావని తెలిపారు. మద్దతు ధరలకు అమ్ముకొనే రైతులు తమ వివరాలను గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులు దగ్గర రిజిస్ట్రేషన్ చేయించుకుని మండలానికి కేటాయించిన కేంద్రాలలో విక్రయించవచ్చుని, కొనుగోలు చేసిని వెంటనే డబ్బులు కూడా రైతుల ఖాతాకు జమ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారిణి పి.పావని తెలిపారు.

### భగత్‌సింగ్ వర్ధంతి వేడుకల్లో భాగంగా మంగమూరులో కాగడాల ప్రదర్శన



సంతనూతలపాడు ,మార్చి 24, ప్రభాతవార్త
సంతనూతలపాడు మండలంలోని మంగమూరు గ్రామంలో సర్దార్ భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి యువత ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలో ప్రదర్శన చేస్తూ జోహార్ సర్దార్ భగత్ సింగ్ ఇంక్విలాబ్ జిందాబాద్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించండి మతోన్మాదాన్ని వ్యతిరేకించండి నిరుద్యోగం సమస్య పరిష్కారం కోసం ఉద్యమిద్దాం అనే నినాదాలతో కాగడాల ప్రదర్శనతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్ మాట్లాడుతూ తెల్లవాడి పరిపాలన పోతే ఈ దేశంలో సకల సమస్యలు పరిష్కారం అవుతాయని రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం నడిపి నూనూగు మీసాల నూత్న యవ్వనంలోనే ఉరికంబాన్ని నవ్వుతూ ముద్దాడిన సర్దార్ భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ తృణప్రాయంగా ప్రాణాలర్పించారని అన్నారు. కానీ నేడు వారు ఆశించినటువంటి ఆశయాలను లక్ష్యాలను పాలకులు మరిచి వారు దేనికైతే వ్యతిరేకంగా పోరాడారో నేడు సామ్రాజ్యవాదులకు రెడ్ కార్పెట్ పరిచి అధికారంలో ఉన్న మోడీకి నమస్కారాలు చేస్తూ ఉన్నారని అన్నారు. మతోన్మాదాన్ని ఉసిగొలుపుతూ దేశంలో ఉన్న యువతను పక్కదారి పట్టించే చర్యలకు ఒడిగడుతూ నిరుద్యోగ సమస్యను దారి మళ్లిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో మోడీ కుటీలత్వానికి వ్యతిరేకంగా నిరుద్యోగ సమస్యపై మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని ఆయన కోరారు. నేడు సామ్రాజ్య వాద దేశాలు చేస్తున్న యుద్ధాలను కూడా వ్యతిరేకించే పరిస్థితుల్లో నేటి భారత ప్రభుత్వం లేదని ఈ విషయాలను కూడా యువత గుర్తించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.మధు. టి,నవీన్, ఎస్‌కే అఖిల్, జై.ప్రహర్ష తదితరులు పాల్గొన్నారు.

**మైనంపాడులో :**
మండలంలోని మైనంపాడులో విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. సుబ్బారావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లను ఆదర్శంగా తీసుకుని యువత పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి యువత నాయకులు అల్లడి బాలాజీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, నాయకులు ఏ.భగత్ సింగ్, గుండవరపు సుబ్బారావు, కరిచేటి హనుమంతరావు, గ్రామ యువత అల్లడి మనోజ్, తుమ్మల సంతోష్, పెరుగు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

### శిక్షణ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతానికి నడుం బిగించండి



సంతనూతలపాడు, మార్చి 24, ప్రభాతవార్త
శిక్షణా తరగతుల ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలు వారి వారి కేంద్రాలు బలోపేతానికి నడుం బిగించాలని రిసోర్సు పర్సన్స్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు పి.నాగలక్ష్మి,ఆర్.పిచ్చమ్మలు కోరారు. మండలంలో చిలకపాడు హైస్కూల్లో సోమవారం నాడు మండల స్థాయిలో అంగన్‌వాడీ టీచర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులలో వారు మాట్లాడారు. ఈ నెల 26వ తేదీ వరకు శిక్షణా తరగతులు జరగనున్నాయి. పోషణ్ బి, పడాయిలపై ఈ శిక్షణ అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమతమ సామర్ధ్యాలను శిక్షణ ద్వారా మెరుగుపరుచుకోవాలని వారు కోరారు. ఈ శిక్షణ తరగతులు కార్యక్రమంలో చిలకపాడు హైస్కూల్ ఉపాధ్యాయులు బి.హరిబాబు, పరాంకుశం మరుత్, కుమార్ ఆత్రేయ్, లు అంగన్‌వాడీ టీచర్లకు పలు రంగాలపై అవగాహన కల్పించారు .సంతనూతలపాడు, వేములపాడు సెక్టార్ పరిధిలో ని అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవంలో భాగంగా ర్యాలీ



సంతనూతలపాడు, మార్చి 24, ప్రభాతవార్త
ప్రంపచ క్షయ వ్యాధి దినోత్సవంలో భాగంగా సంతనూతలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నాడు ర్యాలీ నిర్వహించారు. క్షయవ్యాధి నిర్మూలనకు ప్రజలకు అవగాహన కల్పించారు. సంతనూతలపాడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పమిడి హరిణి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రశాంత్‌రెడ్డి, నాగరాజు, ఆరోగ్యశాఖ ప్రతినిధులు వెంకటేశ్వరరావు, వీరమ్మ, సలోమి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు. క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ పమిడి హరిణి కోరారు.

# వెల్లంపల్లి పొగాకు వేలం గరిష్ట ధర రూ.280



మద్దిపాడు, మార్చి24, ప్రభాతవార్త
వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రంలో పొగాకు అమ్మకాలు నాలుగో రోజు చంద్రపాడు క్లష్టర్ పల్లామల్లి, దొడ్డవరం,తెల్లబాడు రైతులు 245 బేళ్లు అమ్మకానికి తీసుకొచ్చారు. వ్యాపారులు గరిష్ట ధర రూ.280 కనిష్ట ధర రూ.270లు వ్యాపారులు కొనుగోలు చేసినట్లు వెల్లంపల్లి వేలం కేంద్రం నిర్వహణాధికారి కోవి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వేలం కార్యనిర్వహణాధికారి కోవి రామకృష్ణ మాట్లాడుతూ నాణ్యమైన పొగాకు మంచి ధర రావాలంటే గ్రేడింగ్ విధానంలో మెలుకువలు పాటించాలన్నారు. రైతులు పొగాకు బేళ్ళలో అన్య పదార్థాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేలం కేంద్రంలో 10 కంపెనీల పాల్గొనగా వారిలో ఆరు కంపెనీలు పొగాకు బేళ్ళను కొనుగోలు చేశారు. చంద్రపాడు రైతులు 245 బేళ్ల తీసుకురాగా నో బిడ్లు ఐదు చెక్కులు ఒక సీఆర్ మొత్తం బెల్లు వ్యాపారులు కొనుగోలు చేశారు. వేలం కార్యనిర్వహణాదికారి కోవి రామకృష్ణ రైతులకు పలు సూచనలు చేశారు. ఐటీసీ జీపీఐ మేనేజర్లు పాల్గొనగా వెల్లంపల్లి వేలం కేంద్రం రైతు సంఘం అధ్యక్షుడు అబ్బూరి శేషగిరిరావు మాట్లాడుతూ ఈ ఏడాది పొగాకు ఖర్చులు పెరిగిపోయాయని వ్యాపారులు రైతు పరిస్థితి దృష్టిలో ఉంచుకుని కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారిపెద్ది వరహార చౌదరి, మండవ గోవిందరాజులు, మండవ శ్రీరామ్మూర్తి, కాకర్ల విజయకుమార్, రావి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకివారి పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న దారపనేని

**కనిగిరి, మార్చి 24, ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ పంచాయతీ పోతవరం గ్రామ వాస్తవ్యులు అద్దంకి నాగమల్లేశ్వ రరావు, లక్ష్మీదంపతులు కుమార్తె విజయలక్ష్మీ పుష్పాలంకరణ వేడుక విజయవాడలోని వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ పుష్పాలంకరణ వేడుకలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని విజయలక్ష్మీని అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఉమామహేశ్వరరావు, ప్రకాష్, చిన్నారావు, తిరుపాలు, మాల్యాద్రి, మాల్లిఖార్జున, మహేష్, నాగాజు, చీర్లదిన్నె, సుబ్బారావు, నాగభూషణం, అద్దంకి వారి కుటుంబ సభ్యులు నాదెళ్ల వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని విజయలక్ష్మీని అక్షింతలతో ఆశీర్వదించారు.

## కనిగిరిలో 'నో బెట్టింగ్ బ్రో' పై అవగాహన కార్యక్రమం

**కనిగిరి, మార్చి 24, ప్రభాతవార్త**



మండలంలోని ఏరువారిపల్లి గ్రామంలో సర్పంచ్ వెంకటయ్య ఆధ్వర్యంలో ' నో బెట్టింగ్ బ్రో' పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీఐ ఖాజావలి, ఎస్సై శ్రీరామ్ యువతకు బెట్టింగ్ ముప్పు అని వివరించారు. సీఐ ఖాజావలి మాట్లాడుతూ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్, బెట్టింగ్ యాప్స్ వలన యువత జీవితాలు నాశనమవుతున్నాయని అన్నారు. సరదా కోసం ఆడే ఆటలు కావు, ఇది మోసపూరిత మార్గం అని హెచ్చరించారు. అలాగే బెట్టింగ్ కారణంగా జరిగే ఆత్మహత్యలు, కుటుంబాలపై పడే ప్రభావం గురించి వివరించి, యువతను ఈ మాయజాలం నుంచి తప్పుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ వెంకటయ్య మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను సహించబోమని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు, యువత ఈ బెట్టింగ్ వ్యసనానికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ధర్నా

### - సీపీఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

**చీరాల టౌన్, మార్చి24, ప్రభాతవార్త**





రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఎన్నికలలో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నిలబెట్టుకోవాలని సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి ఎన్.బాబురావు అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పేద మహిళలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని రేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని తదితర సమస్యలపై ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్ల స్థలాలకు కేటాయిస్తున్నట్లు ఆయా సచివాలయాలలో లబ్దిదారుల జాబితాన్ని విడుదల చేసినప్పటికి అవి కాగితాలకే పరిమితం అయ్యాయని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ హయాంలో మున్సిపల్ పరిధిలో ఇళ్ల స్థలాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి పొజిషన్ చూపించకుండా స్లిప్పులు మాత్రమే ఇచ్చి పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేశారని అన్నారు. పేదల ఇంటి స్థలం అందని ద్రాక్షగా మారిందన్నారు. అనంతరం తహశీల్దార్ గోపికృష్ణకు ఇళ్ల స్థలాలు కోరుతూ మహిళలు అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నానన్నారు. అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించే ప్రక్రియ జరుగుతున్నాయని, అయితే చీరాల పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్నామని భూమి ఉన్న దాతలు ఎవరైనా సహకరించి ముందుకు వస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం.వసంతరావు, ఎల్‌జయరాజు, ఐవీ ప్రసాద్, గోసాల సుధాకర్, పి.కాలేశా, కోటేశ్వరమ్మ, లక్ష్మీ, ఏసుపాద,ం పవన్ కుమార్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే కొండయ్య

**చీరాల టౌన్, మార్చి 24, ప్రభాతవార్త**



సంక్షేమ పథకాలను అర్హులందరికి అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పీఎం అజయ్ పథకం ద్వారా చీరాల నియోజకవర్గంకు సంబంధించిన సబ్సిడీ రుణాల చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని డీఆర్‌డీఏ వెలుగు ఏపీఎం కే.మధుసూదన్‌రావు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వం పొదుపు సంఘాల మహిళలకు సబ్సిడీతో రుణాలను అందిస్తుందన్నారు. అందులో భాగంగా పీఎం అజయ్ పథకం ద్వారా 12 మంది సభ్యులికి రూ.20లక్షల చెక్కును అందించడం జరిగిందన్నారు. ఇలాంటి సబ్సిడీ రుణాలు , వడ్డీ లేని రుణాలు వారికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీఏ - వెలుగు బాపట్ల క్లష్టర్ కోఆర్డినేటర్ సుబ్బారావు, ఉన్నతి అధికారి ఫణి, చీరాల ఏపీఎం కడెం మధుసూదనరావు, వేటపాలెం ఏపీఎం కాటి అంజిబాబు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

## భూ అక్రమాలపై కొండయ్యకు వినతి

**చీరాల టౌన్, మార్చి 24, ప్రభాతవార్త**



పట్టణ పరిధిలోని 31,32,33 వార్డులలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని అక్కడ భూములను అధికారులతో గుర్తించి పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యకు 31వ వార్డు కౌన్సిలర్ సత్యానందం వినతిపత్రం అందజేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఆయా వార్డుల్లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను అధికారులతో గుర్తించి పూర్తి విచారణ జరిపించాలని కోరారు. 31,32,33 వార్డులో ప్రభుత్వ భూములు ఆక్రమణ చేసిన వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములు అధికారులు తిరిగి స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ఈ నేపథ్యంలో ఆ స్థలాలను అక్కడ వార్డుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

## శిక్షణ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల మరింత బలోపేతానికి పాటుపడండి : ఆర్‌జెడి జయలక్ష్మీ

**సంతనూతలపాడు, మార్చి 24, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇస్తున్న శిక్షణ తరగతులను ససద్వినియోగపరుచుకుని వారి కేంద్రాల అభ్యున్నతికి పాటుపడాలని ఐసీడీఎస్ రీజనల్ జాయింట్ డైరక్టర్ జయలక్ష్మీ కోరారు. సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట హైస్కూల్‌లో సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.రమ అధ్యక్షత వహించారు. మూడు రోజులు పాటు పేర్నమిట్ట సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు పోషణ బి పడాబి అనే రంగాలపై శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ ఫణి రాజకుమారి, సూపర్‌వైజర్లు అనురాధ, ఆదిలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## చీమకుర్తి అభివృద్ధిపై చెరగని సంతకం వేమా యల్లయ్య

**చీమకుర్తి, మార్చి 24, ప్రభాతవార్త**



చీమకుర్తి ప్రాంతంలో వేమా యల్లయ్య సేవలు, అభివృద్ధిపై వారి పాత్ర మరువరానిదని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి శాసన సభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కొనియాడారు. సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ స్వర్గీయ వేమా ఎల్లయ్య 29వ వర్ధంతి చీమకుర్తిలో ఎమ్మార్వో ప్రాంగణంలోని వేమా యల్లయ్య మెమోరియల్ భవనం సోమవారం జరిగింది. ఆయన తనయుడు, చీమకుర్తి జడ్పిటిసి సభ్యులు వేమా శ్రీనివాసరావు నాయకత్వంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. తొలుతగా వేమా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.జవహర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ సంతనూతలపాడు శాసనసభ్యునిగా ఈ నియోజకవర్గంలో ఎనలేని సేవలు చేసిన మహనీయుడు వేమా ఎల్లయ్యని పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ నుండి నిరుపేదలకు బంజరు భూముల పంపిణీ పక్కా గృహాల నిర్మాణం ఇందిరమ్మ బావులు నిర్మాణం లాంటి పేద వర్గాలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేశారన్నారు. మరొక ముఖ్యఅతిథిగా పాల్గొన్న దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ చీమకుర్తి మండలంపై ప్రత్యేక శ్రద్ధతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జూనియర్ కాలేజ్ ఎమ్మార్వో కార్యాలయ ప్రాంగణం పశువుల క్షేత్రం మహిళా మండలి భవనం ఇలాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి చీమకుర్తి ప్రాంత ప్రజల్లో గూడు కట్టుకున్న నాయకుడుగా వేమా ఎల్లయ్య నిలిచిపోయారని వారి బాటలో వారి కుమారుడు చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు ఆ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా ప్రత్యేకంగా వేమా యల్లయ్య గారి విగ్రహానికి నివాళులర్పించి చిన్న కుటుంబంలో జన్మించి రాష్ట్రస్థాయిలో ఎస్సీ నాయకుడుగా మంచి గుర్తింపు పొంది ఆనాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ద్వారా మరువలేని అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మనసుల్లో నిలిచిన నాయకుడు వేమా యల్లయ్య అన్నారు. అధ్యత వహించిన డాక్టర్ బి జవహర్ మాట్లాడుతూ నెహ్రూ నగర్ వీవర్స్ కాలనీ గాంధీనగర్ నగర్ బూదవాడ పంచాయతీ పరిధిలో వేమా యల్లయ్య నగర్ పేరుతో 150 కుటుంబాలకు ఆశ్రయం కల్పించి ఇళ్ల స్థలాలు ఇప్పించడమే కాకుండా ఇండ్లు కూడా నిర్మించి ఒక కాలనీగా ఏర్పాటు చేసి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసిన మహా మనిషి వేమా యల్లయ్య అన్నారు. అనంతరం మెమోరియల్ భవన్లో నిరుపేద విద్యార్థినీ విద్యార్థుల ఉద్యోగ అవకాశాల కోసం త్వరలో ఏర్పాటు చేయబోయే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కిల్ హబ్ సెంటర్ కు సంబంధించిన డెమో ప్రదర్శనను వీక్షించారు. వేమా యల్లయ్య మెమోరియల్ ట్రస్ట్ తరఫున వారి కుమారుడు జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు మరియు కుటుంబ సభ్యులు ఉదయం ఎనిమిది గంటలకే వారి స్వగ్రామమైన కె.వి పాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్, సౌండ్ సిస్టంను అందించారు అనంతరం చీమకుర్తిలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వేమా యల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు అనంతరం వేమా యల్లయ్య నగర్ ఎంపీపీ స్కూల్‌కు బీరువా బహుకరించి పిల్లలకు వాటర్ బాటిళ్లు పంపిణీ చేసి శుభదిన్ భోజన్ పథకం ద్వారా పిల్లలకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల పార్టీ, పట్టణ పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు కృష్ణపాటి శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గోపురపు రాజ్యలక్ష్మీచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నం శ్రీధర్‌బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్లు చల్లా అంకులు,కొత్రపు రాఘవ,కౌన్సిలర్లు పాటిబండ్ల గంగయ్య, తప్పెట బాబురావు, సోమ శేషాద్రి, బడే అయ్యప్ప రెడ్డి, మేకల ఎల్లయ్య, కాశి, సుందర్ రామిరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సంతనూతలపాడు జడ్పిటిసిదుంపా రమణమ్మ, ఎస్ ఎన్ పాడు మండల పార్టీ అధ్యక్షులు దుంప చెంచిరెడ్డి, సీనియర్ నాయకులు దుంప యల్లమందరెడ్డి, తెల్ల మేకల గాంధీ, పోకూరి రామకృష్ణారెడ్డి, ఎస్.కె భాష, పేరం శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పోషన్ భీ పడాయి భీ కార్యక్రమం

**కొత్తపట్నం. మార్చి 24. ప్రభాతవార్త**



అంగన్వాడి కార్యకర్తలకు మూడు రోజులు పాటు కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పి బి పి బి కార్యక్రమాన్ని కొత్తపట్నం మండలం, ఒంగోలు రూరల్ మండలం కలిపి 98 అంగన్వాడి కార్యకర్తలతో శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్‌జెడి జ్యోతిలక్ష్మీ మాట్లాడుతూ పిల్లలకు పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యను కూడా అందిచాలని తెలిపారు. జాతీయ విద్యా విధానం ప్రకారం నాణ్యమైన విద్య లో మెలుకువలు కోసం ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు. పిల్లలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని తెలియజేశారు. నవచేతన కార్యక్రమం ద్వారా 03,3 6 సంవత్సరాలలోపు పిల్లలకు ఆదర్ శాల అనే కొత్త కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మూడు రోజులు జరిగే శిక్షణ కార్యక్రమానికి ప్రతి అంగన్వాడి కార్యకర్త హాజరై సంకల్పంగా అర్థం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జెడి జయలక్ష్మీ, సిడిపిఓ రాజకుమారి, సూపర్వైజర్స్ రాణి,ఆదిలక్ష్మి ,అనురాధ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీ-4 సర్వే కార్యక్రమం

**చిన్నగంజాం, మార్చి 24, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్న పీ-4 కార్యక్రమాల్లో భాగంగా కొత్తపాలెం సర్పంచ్ అసోది బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన పీ-4 కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రభుత్వం ప్రవేట్, ప్రజలు భాగస్వామ్యంతో పేదరికాన్ని నిర్మూలించడమే దీని లక్ష్యం అని అసోది బ్రహ్మానందరెడ్డి అన్నారు. కొత్తపాలెం సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు సమాజంలో 20శాతం అత్యంత నిరుపేదల అభ్యున్నతికి పీ-4 మోడల్ ప్రభుత్వం, దాతలు, ప్రజలు భాగస్వామ్యం ద్వారా 10 శాతం తెలుగు ప్రభ ప్రవాసులు అధిక సంపన్న వ్యక్తులు సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి పీ-4 సర్వే నిర్వహించడం జరిగింది. కొత్తపాలెం పంచాయతీ పరిధిలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే.బాబురావు, సచివాల య సిబ్బంది, యానిమేటర్స్,అంగన్‌వాడీ టీచర్స్, ప్రభుత్వ ప్రతినిధులు,గ్రామపెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## భార్యను చంపిన కేసులో భర్తకి జీవిత ఖైదు

### - నేరం జరిగిన తొమ్మిది నెలల్లోపే నింతుడికి జైలు శిక్ష

**చిన్నగంజాం, మార్చి 24, ప్రభాతవార్త**



మహిళలపై అఘాయిత్యాలకు ప్లాపడితే కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ దూడి హెచ్చరించారు. చిన్నగంజాం పోలీసు స్టేషన్ పరిధిలో 2024 జూన్ 6న జరిగిన హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ.1600 నగదు జరిమాన విధిస్తూ ఒంగోలు మూడో అదనపు జిల్లా సెషెన్స్ కోర్టు న్యాయమూర్తి డి.రాములు సోమవారం తీర్పు వెలువరించారు. కేసు వివరాలను పరిశీలిస్తే బాపట్ల జిల్లా చిన్నగంజాం గ్రామం, మండలంలోని మహాలక్ష్మీ కాలనీకి చెందిన కత్తుల శ్రీను 2024జూన్ 6వ తేదీన తన భార్య అయిన కత్తుల దుర్గను అనుమానంతో అతికిరాతకంగా నరికి చంపాడు. అత్యంత స్వల్ప కాలంలో నిందితుడికి జీవిత ఖైదు పడేవిధంగా చర్యలు తీసుకున్న పోలీసు అధికారులను, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ

**ఒంగోలు, మార్చి 24, ప్రభాతవార్త**



టంగుటూరు మండలంలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు 2023-24 లో జరిగినటువంటి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ వారు రావడం జరిగింది. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ సర్వ శిక్ష అభియాన్ పనుల మీద సోమవారం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది, సోషల్ ఆడిట్ సిబ్బందికి సమన్వయ మీటింగ్ జరిగింది. సోషల్ ఆడిట్ వారు షెడ్యూల్ ఇవ్వగానే అందరికి తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ ఆర్.దేవసేన కుమారి, ఏపీడీ సుబ్బారావు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

**ముండ్లమూరు, మార్చి24, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్ నందు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సందర్భంగా అక్కడ బందోబస్తు భద్రత సిబ్బంది పరీక్షా కేంద్రాన్ని సందర్శించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన మండల తహశీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ, ఎస్సై వై.నాగరాజు, పోలీసు సిబ్బంది పరీక్షా సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ హెల్త్ ఎడ్యుకేటర్‌గా రాజు

**ముండ్లమూరు, మార్చి 24, ప్రభాతవార్త**



ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మారెళ్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ కేఏ రాజుకి క్షయ నివారణ సేవలు అందించినందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, రిమ్స్ ఛాతి విభాగాధిపతులు అభినందిస్తూ ఉత్తమ సర్వీసు సర్టిఫికేట్ అందించారు. పీహెచ్‌సీ మారెళ్ల వైద్య సిబ్బంది, వైద్యాధికారులు డాక్టర్ సీహెచ్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ బి.మధుశంకర్ అభినందించారు.

## ముగ్గురు పేకాట రాయుళ్ల అరెస్టు

**ముండ్లమూరు, మార్చి 24, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలం పులిపాడు గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై వై.నాగరాజు తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడిలో ముగ్గురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.31,500లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలియజేశారు.

## డీఎస్పీకి అభినందనలు తెలిపిన కపురం

**దర్శి, మార్చి 24, ప్రభాతవార్త**



దర్శి పోలీసు సబ్ డివిజన్ డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ ఉత్తమ డీఎస్పీ(రాష్ట్ర ఉత్తమ సేవా పథకం)గా ఎంపికైన శుభ సందర్భంగా ప్రకాశం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మాజీ ఈసీ మెంబర్ పానుగంటి వెంకట మోహన్‌రావులు ఇరువురు కలిసి దర్శి పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో రాష్ట్ర ఉత్తమ సేవా పథకానికి ఎంపికై ఉగాది పండుగ రోజున ఉత్తమ డీఎస్పీగా అవార్డును అందుకోబోతున్న దర్శి డీఎస్పీ బి.లక్ష్మీ నారాయణను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కపురం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వృత్తిపరంగా అంకితభావంతో పని చేసి, నియమ నిబద్ధతతో అవార్డులు, రివార్డులు సొంతం చేసుకొని సమాజానికి వెరసి దేశానికి ఎంతో ఆదర్శప్రాయులుగా భావి తరాల వారికి మార్గదర్శకులవుతారని డీఎస్పీ సేవలను కపురం శ్రీనివాసరెడ్డి కొనియాడారు.

## పోషణ్ బి పడాయి బి శిక్షణా తరగతులు

**దర్శి, మార్చి 24, ప్రభాతవార్త**



అంగన్‌వాడీ కార్యకర్తలకు 24,25,26 మూడు రోజుల పాటు పోషణ్ బి పడాయి బి శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నాయి. దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు అంగన్‌వాడీ కార్యకర్తలు శిక్షణలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆధార్ శిల నవచేతనపై, సాక్షం అంగన్‌వాడీ మిషన్ పోషణ్ 2.0 ఒక కార్యక్రమం జాతీయ విద్యా విధానం 2020 క్రింద అభివృద్ధికి పిల్లల అభివృద్ధి శారీరక మానసిక మేధో సాంఘిక సౌందర్య అభివృద్ధిపై శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాలు పొతకమూరు జడ్పీ హైస్కూల్ నందు సీడీపీఓ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. ఈ తరగతులను మూడు బ్యాచ్‌లుగా విభజించి సీడీపీఓ సీహెచన భారతి, సూపర్‌వైజర్లు జి.జ్యోతి, సీహెచ్ సుభాషిణి, కే.అనురాధ, బి.సునీత, పథం జిల్లా కోఆర్డినేటర్ వి.వెంకటరావు పాల్గొన్నారు.

## వృద్దులు పండ్లు అందజేత

**దర్శి, మార్చి 24, ప్రభాతవార్త**



దర్శి మండలం గణేశ్వరపురంకు చెందిన పి.రామయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా దర్శి శ్రీషిర్డీ సాయిబాబా వృద్ధల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, రొట్టెలు, 50 కేజీల బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా వారి కుమారులు పి.నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నిడమానూరులో అభివృద్ధి పనులు ప్రారంభం

**నాగులుప్పలపాడు, మార్చి 24, ప్రభాతవార్త**



సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు నాగులుప్పలపాడు మండలం బి.నిడమానూరు గ్రామంలో రూ.20లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ముందుగా క్రిస్టియన్ కాలనీలో రూ.10లక్షల నిధులతో సైడు కాలువలు డ్రైనేజీ పనులకు స్థానిక నాయకులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. మిగాతా రూ.10లక్షలను అంబేద్కర్ కాలనీలో అభివృద్ధి పనులకు కేటాయిస్తామని కాంట్రాక్టర్ కాకర్ల లక్ష్మీ వరప్రసాద్(చిన్న) తెలిపినట్లు స్థానిక టీడీపీ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు మోషే, సౌలు, పైడి నాగేశ్వరరావు, రాజా, లాజర్, తిమోతి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల పోషణ కీలకం - ఎంపీడీఓ మహాలక్ష్మీ

**నాగులుప్పలపాడు, మార్చి24, ప్రభాతవార్త**



అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడు రోజులు పాటు శిక్షణా కార్యక్రమాలను నాగులుప్పలపాడు ఎంపీడీఓ మహాలక్ష్మీ సోమవారం ప్రారంభించారు. తొలి రోజు పోషణ బి పడాయి బి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ సున్నా నుండి మూడు సంవత్సరాలు చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషణ సమృద్ధిగా అందిస్తే వారి మానసిక ఎదుగుదలతో పాటు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వారి తల్లిదండ్రులకు వివరించి చిన్నారులకు అందే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలపై ఉందని బాధ్యతలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఇవాంజలి సూపర్‌వైజర్‌లు ఉషారాణి, పద్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిజిటల్ అసిస్టెంట్‌గా సౌజన్య

**నాగులుప్పలపాడు, మార్చి 24, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు మహిళా పోలీసుగా విధులు నిర్వర్తిస్తున్న సౌజన్యను డిజిటల్ అసిస్టెంగ్‌గా నియామకం అయ్యారు. ఈ మేరకు సోమవారం ఎఫ్‌ఏసీ ఉత్తర్వుల జారీ అయినట్లు ఎంపీడీఓ మహాలక్ష్మీ తెలియజేశారు.

## విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్ల అందజేత

**నాగులుప్పలపాడు, మార్చి 24, ప్రభాతవార్త**



పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఎండ, వేడిమి తాకిడి నుండి కాపాడాలన్న లక్ష్యంతో వారు పరీక్ష మరింత మెరుగ్గా రాయడానికి ఉపయోగకరంగా ఉండేందుకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నామని సామాజిక సేవా కార్యకర్త తెలగతోటి సుబ్బయ్య తెలిపారు. ఉప్పుగుండూరు గ్రామంలోని-2 పరీక్షా కేంద్రాలలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సోమవారం ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

25-3Pg6exHMNWJQE.qxd:25-3Pg6exHMNWJQE.qxd 01/01/01 10:21 AM Page 1





## దుర్గమ్మ వారి అలంకారానికి నూతన బంగారునగలు

**ఇంద్రకీలాద్రి, మార్చి 24, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ వారి అలంకార నిమిత్తం 16 గ్రాముల బంగారు సత్తు, బులాకీలను హైదరాబాద్‌కు చెందిన టి శ్రీకాంత్ దంపతులు సోమవారం ఆలయ డిప్యూటి ఇఒ ఎం రత్నరాజుకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## బిసిలకు 52శాతం రిజర్వేషన్లివ్వాలి

**విజయవాడ, మార్చి 24, ప్రభాతవార్త :** బిసిలకు అన్నింటా 52% రిజర్వేషన్లివ్వా ల్సిందేనని మాజీ డిజిపి, బిఎస్‌పి ఏపి సమన్వయకర్త డా పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీహార్‌లో జరిగిన జనగణనలో 65% బిసిలుండడంతో వారికి 65%రిజర్వేషన్లిస్తున్నట్లు బీహార్ సిఎం నితీష్‌కుమార్ ప్రకటించారని, కానీ అదేసమయంలో ఏపిలో జరిగిన బిసి కులగణన లో మాత్రం గత జగన్ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వాలు బిసిల జనగణన వివరాలు చెప్పకుండా దాటవేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వద్ద వున్న లెక్కల ప్రకారం 51.69% బిసిలున్నారన్నారు. టిడిపి అంటే బిసిల పార్టీ అని చెప్పే చంద్రబాబు నాయుడు తమ ప్రభుత్వం వద్ద వున్న అసలైన జనగణన లో బిసిల లెక్కలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. బిసిలకు విద్య, ఉద్యోగం, స్థానిక సంస్థల్లో పదవులు అన్నింటా 52శాతం రిజర్వేషన్లివ్వాలని డిమాండ్ చేవారు. మా కులాల జనాభాకు తగినంత రిజర్వేషన్లివ్వకుంటే మిమ్ములను మేమెందుకు ఎన్నుకోవాలని సూటిగా ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ బి పరంజ్యోతి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి గౌతమ్ కుమార్ పాల్గొన్నారు.

### మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా డాక్టర్ సూర్యదేవర కేశవరావుబాబు



**విజయవాడ, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్య రంగంలో విశేష సేవలందించిన డాక్టర్ నార్యదేవర కేశవరావు బాబు ప్రతిష్టాత్మకమైన పదవికి ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా ఆయనను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేసిన డాక్టర్ కేశవరావుబాబు.. మధుమేహ చికిత్సా నిపుణులుగా విశిష్ట ఖ్యాతి గడించారు. మధుమేహం, రక్తపోటుకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలుగు భాషలో పలు రచనలు చేసి, వైద్య పరిశోధనల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఓడీఏ ప్రాజెక్టు వైద్యాధికారిగా, వీఎంసీ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసరుగా, వీఎంసీ స్కూల్ హెల్త్ ప్రాజెక్ట్ హెల్త్ ఆఫీసరుగా సేవలందించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ అధ్యక్షుడిగా సమర్థవంతంగా సేవలందించిన డాక్టర్ కేశవరావుబాబు.. ప్రస్తుతం ఐఎంఏ స్టేట్ వర్కింగ్ కౌన్సిల్ మెంబరుగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా, హాస్పిటల్ బోర్డ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నిర్వహించిన పలు కార్యక్రమాలకు పరిశీలకుడిగా వ్యవహరించారు.

## రాజమహేంద్రవరంలో జంట హత్యలు

## ప్రియుడే కాల యముడు - ప్రియురాలితో పాటు ఆమె తల్లి హత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 24( ప్రభాతవార్త):** ప్రియుడే కాలయముడు గా మారి ప్రియురాలితోపాటు ఆమె తల్లిని హత్య చేసి పరారైన సంఘటన రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట లో చోటుచేసుకుంది. బొమ్మూరు సీఐ కాశీ విశ్వనాథం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఏలూరు ఏఎస్ఆర్ స్టేడియం కూడలి వెనక మసీదు వీధికి చెందిన అబ్దుల్ మజీదుకు ఇద్దరు భార్యలు. మజీద్, రెండో భార్య ఎండీ సాల్మ(38) దంపతులకు సామ్య అలియాస్ సన(16) కుమార్తెకలదు. మజీద్ మొదటి భార్యకు ముగ్గురు కుమారులున్నారు. వారు రాజమహేంద్రవరంలో స్థిరపడ్డారు. మూడేళ్ల కిందట మజీద్ అనారోగ్యంతో మృతి చెందారు. నాటి నుంచి రెండవ భార్య కుమార్తె సన పలు ఈవెంట్స్ లో వ్యాఖ్యాతగా చేస్తూ తల్లితో జీవిస్తోంది శ్రీకాకుళం జిల్లా నందిగామ మండలం కొత్తవీధికి చెందిన పిల్లా శివకుమార్ ప్రస్తుతం హైదరాబాద్ లో ఉంటూ సినిమాల్లో లైట్ బాయ్గా చేస్తుంటాడు.

# జగ్గయ్యపేట మున్సిపాలిటీ నుండి చరిత్రాత్మక బడ్జెట్

## - అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ - మద్దతు పలికిన జనసేన - అభివృద్ధి లేదంటూ నిరసన వ్యక్తంచేసిన వైఎస్సార్సీ

**జగ్గయ్యపేట, మార్చి 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాల్టీ చారిత్రాత్మక బడ్జెట్ (2025-26)ను ప్రవేశపెట్టిందని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, ఎంఎల్ఏ, మున్సిపల్ ఎక్స-అఫీసియో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అభినందించారు. సోమవారం కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన 2025-26 బడ్జెట్ సాధారణ సమావేశానికి చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. జగ్గయ్యపేట చరిత్రలో ఏనాడూ లేని విధంగా అభివృద్ధికి పెద్దపీట వేస్తూ దాదాపు రూ.30 కోట్ల వార్షిక బడ్జెట్‌ను సభలో ఆమోదించారు. అయితే కూటమిలోని జనసేన పార్టీ కౌన్సిలర్లు బడ్జెట్‌కు మద్దుతు పలుకగా ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ముగ్గురు వట్టెం మనోహర్, వైస్‌చైర్‌పర్సన్ హఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, కో-ఆప్షన్ సభ్యురాలు బషీరున్నీన మున్సిపాల్టీలో అవినీతి జరుగుతుందని, దాదాపు రూ.20 కోట్ల అక్రమ లేఅవుట్ల వలన మున్సిపాల్టీ నష్టపోతోందని, ఇందులో కమిషనర్, చైర్మన్, టౌన్‌ప్లానింగ్ అధికారుల వాటా ఎంత అంటూ పోడియం ముందు బైఠాయించి నిరసన వ్యక్తంచేశారు. సభ్యులు కుర్చీల్లో కూర్చోవాలని ఎన్నిసార్లు చైర్మన్ సూచించినా వినకపోవటంతో చైర్మన్ రాఘవేంద్ర, వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్, పట్టణపార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కొద్దిసేపటి అనంతరం సస్పెన్షన్‌ను రద్దు చేస్తున్నట్లు ఎంఎల్ఏ రాజగోపాల్ ప్రకటించారు. పలు గ్రాంట్ల ద్వారా రూ.9.85 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సభలో ఆమోదం తెలిపారు. ఎంఎల్ఏ కృషితో డిఎంఎఫ్‌టి గ్రాంటు ద్వారా దాదాపు రూ.7కోట్లకు పైగా, 15 ఆర్థిక సంఘం నిధులతో రూ.1.50 కోట్లతో పలు వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించే అంశాలను ఆమోదించారు. ఇంత వరకు ఎన్నడూ రూ.9.50 కోట్లకు పైగా నిధులు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను కౌన్సిల్‌లో పొందుపర్చలేదని ఇది చారిత్రాత్మక బడ్జెట్ అని చైర్మన్ రాఘవేంద్ర అన్నారు. అక్రమ లే-అవుట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని,



మున్సిపల్ బడ్జెట్‌ను చైర్మన్ రాఘవేంద్ర, ఎంఎల్ఏ రాజగోపాల్‌లకు ప్రత్యేక బ్యాగ్ ద్వారా అందజేస్తున్న కమిషనర్ రామ్మోహన్.

స్పష్టమైన హామీ ఇవ్వాలని కౌన్సిలర్ మనోహర్ చైర్మన్‌తో వాగ్వాదానికి దిగటంతో సభలో కొద్దిసేపు గంద్రగోళ పరిస్థితి నెలకుంది. జనసేన నేత, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారగణం తీరు బాగుగా లేదని, ఇంగిత జ్ఞానం కూడా లేదని, పలు అంశాలపై ఆరోపణలు చేస్తూ మండిపడ్డారు. సమావేశంలో జనసేన యువనేత సామినేని వెంకట కృష్ణప్రసాద్‌తోపాటు, అధికార టిడిపి కౌన్సిలర్లు, ఎస్ఐ రాజు పలు విభాగాల సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# నష్ట పోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

## వచ్చేది మన ప్రభుత్వమే - వచ్చిన నెలకే రైతుల కళ్లలో ఆనందం కలిగిస్తా

**పులివెందుల,మార్చి24,ప్రభాతవార్త:** నియోజక వర్గంలోని లింగాల మండలంలోను మరియు సరిహద్దు శివారులోనీ అనంత జిల్లా గ్రామాలలో శనివారం రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షానికి కనీ వినీ ఎరుగని రీతిలో అపార నష్టం వాటిల్లింద ని మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు.సోమవారం లవైఎస్సార్ జిల్లాలలోని లింగాల మండలం లోని పార్న పల్లి ,తాతిరెడ్డిపల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా పడిపోయిన అరటి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడారు. పంట నష్టం కారణంగా వారి ఆవేదనను అర్థం చేసుకు న్నారు. రైతులను ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల కోసం పోరాటం చేస్తామన్నారు.అనంతరం మీడియా సమావేశంలో వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులపై కపట ప్రేమ చూపుతోంద న్నారు.రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఇలాంటి సమయంలో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు భీమా, ఇన్‌పుట్ సబ్సిడీ అందజేయాలన్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం వ్యాపారంతో వ్యవహరించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉచిత పంటల బీమాను ఎత్తి వేశారు అని చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు సున్నా వడ్డీ రుణాలు కూడా అందడం లేదనీ రైతులకు



నేల కొరిగిన అరటిని మాజీ సిఎంకి చూపిస్తున్న రైతులు

ఇన్పుట్ సబ్సిడీ, భీమా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వర్షాలు, గాలులతో పంట నష్టం తీవ్రంగా ఏర్పడిందనీ అరటి టన్ను నెల కిందట రూ.26 వేలు ధర పలికితే ఇప్పుడు ఎవరూ అడిగేవారు కానీ కొనే వారు లేరు అని ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ హయాంలో ఉచిత పంటల బీమా రైతులకు హక్కుగా ఉండేది అని , మన వైఎస్సార్సీపీ పాలనలో ప్రతీ రైతుకు న్యాయం చేశామన్నా రు. అరటి సాగులో రాష్ట్రంలోనే పులివెందుల నంబర్ వన్ స్థానంలో ఉందినీ మా ప్రభుత్వంలో రూ.25 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్లు ఏర్పాటు చేశామని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్లు కూడా వాడుకోలేక పోతున్నారు.ప్రభుత్వం స్పందించి యూజర్ ఏజెన్సీకి అప్పగించి ఉంటే నష్టం జరిగేది కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది మన ప్రభుత్వమే అని మళ్లీ ప్రతీ రైతు కళ్లలో ఆనందం కనిపించేలా చేస్తామన్నారు.

# ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను సత్కరించిన ఎపిఎన్జీజివో నేతలు



**విజయవాడ, మార్చి24,ప్రభాత వార్తప్రతినిధి:**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌ను మన రాష్ట్ర ఏపీఎన్జీజివో అధ్యక్షులు కా. కె. వి. శివారెడ్డి.ప్రధాన కార్యదర్శి కా. ఎ. విద్యాసాగర్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియ జేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జి.పి.ఎఫ్., ఏ.పి.జి.ఎల్.ఐ లకు సంబంధించిన రు.6200 కోట్ల బకాయిలు చెల్లించినందులకు ధన్యవాదములు తెలియజేశారు. ప్రభుత్వంలో భాగస్వాములయిన ఉద్యోగుల బాగోగులు చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత, అందుకనే ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు విడుదల చేశారని మంత్రి తెలియజేశారు. పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులు, గురుకుల ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచే విషయం, మిగిలిన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, పి.ఆర్.సి కమీషన్ చైర్మన్ ని నియామకం వంటి విషయాలను ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకొని వచ్చి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీజివో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె. జగదీశ్వర రావు, కోశాధికారి రంగారావు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర్, విజయవాడ నగర శాఖ అధ్యక్షులు సి హెచ్. సి. వి. ఆర్. ప్రసాద్, కాపిటల్ సిటీ అమరావతి కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్. భారతీ ప్రసాద్, రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు పి.సురేఖ పాల్గొన్నారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి అందిస్తున్న మంత్రి పార్థసారధి

## మలబార్ సామాజిక బాధ్యత అభినందనీయం : మంత్రి కొలుసు పార్థసారధి

**విజయవాడ, మార్చి 24, ప్రభాతవార్త :** సామాజిక బాధ్యతతో మలబార్ అందిస్తున్న సేవలు అభినందనీయమని సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. సోమవారం విజయవాడలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నేతృత్వంలో విద్యార్థినిలకు ఇచ్చే స్కాలర్‌షిప్పులను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 60 వేల మందికి దేశవ్యాప్తంగా భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

# బలభద్రపురంలో 31వైద్య బృందాలతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

## - ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**సచివాలయం,మార్చి 24,ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా బలభద్రపురం గ్రామంలో 31వైద్య బృందాలతో సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో అనపర్తి శాసన సభ్యులను బలభద్రపురంలో క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు అవడంతో పాటు మరణాలు కడా సంభవిస్తున్నట్లు సభ దృష్టికి తెచ్చారని పేర్కొన్నారు.ఈ సందర్బంగా రాష్ట్ర సచివాలయంలోఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరోగ్యశాఖ ఇప్పటికే నవంబర్ 2024నుండి నోటి రొమ్ము,గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ చేసే సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్‌ను నిర్వహిస్తుందని ఇప ్పటికే 47శాతం జనాభాను కవర్ చేయడం జరిగిందన్నారు.బలభద్రపురంలో 3500గృహాలుండగా 10.800మంది జనాభా ఉండగా వైద్యబృందాలు 2025మార్చి 22,23 తేదీల్లో 8830మంది వ్యక్తులను కవర్ చేసూ ్త 2803గృహాలను శ్రే చేయడం జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ క్యాన్సర్ అనేది నేడుప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాధిని క్యాన్సర్‌వా ్యధిని ప్రాదమిక దశలోనేగుర్తించ గలిగితే మెరుగైన ఫలితాలు వస్తాయని సకాలంలో తగిన నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప ్తి చేశారు. క్యాన్సర్‌అనుమానిత కేసులుగా గుర్తించినవారికి మెరుగైన చికిత ్సలకై విశాఖపట్నం హోమీబాబా క్యాన్సర్‌కేంద్రం ద్వారా గాని లేదా ఎన్టీఆర్ వైద్యసేవలో ఎంపానల్డ్ ఆసుపత్రుల్లో చికిత ్స పొందాలని వారికే ఆప్షన్ ఇవ్వడం జరిగిందన్నారు,అంతేగాక కా ్యన్సర్‌కు సంబంధించి ఎన్టీఆర్ వైద్యసేవలో 256ప్రొసీజర్లను పొందుపర్చడం జరిగిందన్నారు.

# తిరుమల సమాచారం

## ఏప్రిల్ 6నుండి ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలు



**తిరుమల,మార్చి 24ప్రభాత వార్తప్రతి నిధి:** టిటిడి ఆధ్వర్యంలోని కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్స వాలు ఏప్రిల్ 6వతేదీ నుండి 14వతేదీ వరకు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్స వాలకు సంబంధించి బుక్‌లెట్స్‌ను సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్య భవనంలో పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మంతో కలసి బోర్డు సభ్యులు ఆవిష్కరించారు. ఈ బ్రహ్మోత్సవాలకు ఏప్రిల్ 5వతేదీ అంకురార్పణ జరుగుతుంది. ఏప్రిల్ 9న హనుమంతవాహనం, 10న గరుడవాహనం, 11న సాయంత్రం 6.30గంటల నుండి 8.30గంటల వరకు సీతారాముల కల్యాణం వేడుకగా జరగనుందన్నారు. టిటిడి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులందుకోవాలన్నారు.

## టిటిడికి దాతలు విరాళాలు రూ.16.67లక్షలు



**తిరుమల,మార్చి 24ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తి విశ్వాసాలతో ఓ దాత పెద్ద మొత్తంలో విరాళాలందజేశారు. విజయవాడకు చెందిన ఎన్. శివరామ్‌ప్రసాద్ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 10,01,116రూపాయలు విరాళంగా అందజేశారు. కాకినాడకు చెందిన ఎలైట్‌ఇన్‌స్ట్రుమెంట్స్ మేనేజింగ్ పార్టనర్ సూర్య నారాయణరెడ్డి 6.66లక్షలు రూపాయలు విరాళాలను సోమవారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు డిడిల విరాళాలు అందజేశారు. దాతలను బోర్డుసభ్యురాలు పనబాకలక్ష్మితో కలసి ఛైర్మన్ అభినందించారు.

## 'కాంతా' చిత్రం తెలుగు, హిందీభాషల్లో - అందరూ బాగుండాలన్న సినీనటుడుసుమన్



**తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:** తాను నటిస్తున్న కాంతా చిత్రం తెలుగు, హిందీభాషల్లో త్వరలోనే విడుదల కానుందని, ఇప్పుడు చిత్రాలు నిర్మాణదశలో ఉన్నాయని సినీనటుడు సుమన్ తెలిపారు. తాను నటిస్తున్న చిత్రాలు మలయాళం, ఒరియా,కన్నడ భాషల్లోనూ రానున్నా యన్నారు. రాష్ట్రం బాగుండాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. అందరికీ మంచి జరగాల న్నారు.

## వెంకన్న సేవలో వేదవర్ధనతీర్థస్వామి



**తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:** ఉడిపి శిరూర్‌మఠం పీఠాధిపతి వేదవర్ధనతీర్థస్వామి సోమవారం ఉదయం తిరుమలకు విచ్చేశారు. శిష్యులతో కలసి వచ్చిన స్వామికి ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి,అర్చకులు సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వేదవర్ధనస్వామికి పెద్దమర్యాద చేశారు.

## జ్ఞానామృతం - తాత్విక రహస్య ప్రకాశం గ్రంథం ఆవిష్కరించిన కంచి స్వామి

**శ్రీకాళహస్తి,మార్చి 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తికి చెందిన కవి,రచయుత పలు గ్రంథాలలో శ్రీకాళహస్తీశ్వరుని మహత్యాలను తెలియజేసిన ప్రసూనా దోరస్వామి రచించిన 'జ్ఞానామృతం-తాత్విక రహస్య ప్రకాశం' అనే గ్రంథాన్ని సోమవారం కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర స్వామి ఆవిష్కరించారు. కంచికామకోటి పీఠాధిపతి తన విజయ యాత్రలో భాగంగా పుణ్యక్షేత్రమైన దక్షిణకైలాసం శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో ఆరు రోజుల పాటు పూజలు జరుపుటకు వచ్చారు. కైలాసగిరుల్లోని గంగా సదన్‌లో తమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్థానికులకు దిశ దెశ నిర్దేశం చేస్తూ ధార్మిక ప్రవచనాలతో తన విజయయాత్రను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తికి చెందిన ప్రసూనాదొరస్వామి రచించిన గ్రంధాన్ని ఆవిష్కరణ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సంబంధించిన నిగూఢ అంశాలతో పాటు వేద వేదాల్లో గల పరాశక్తి అమ్మవారి విశిష్టితను,శ్రీలలితా సహస్రనామాల సమన్వయంతో ,సౌందర్యలహరి,,కనక ధారా స్తోత్రాల లాంటి గ్రంధంగా తీర్చి దిద్దారు.ఈ గ్రంధాన్ని ఆవిష్కరించిన విజయేంద్ర సరస్వతి మాట్లాడుతూ గ్రంధాలు సనాతన ధర్మాన్ని చాటాలన్నారు. ఈ గ్రంథంలోమన సనాతన ధర్మం యొక్క మూలాలను అధ్యయనం చేస్తున్నప్పుడు ముఖ్యమైన అంశం వేదాలు,వేదాంగాల గురించి చక్కని వివరణ పొందుపరచటం కవిలోని ఆధ్యాత్మిక చింతనకు నిదర్శనం అన్నారు.ఈ విభాగంలో మహర్షి వేదవ్యాసుడు భావించిన వేదాల నిర్మాణం వర్గీకరణతో చర్చించబడిందన్నారు.



గ్రందాన్ని ఆవిష్కరించిన కంచిస్వామి శంకర విజయేంద్రసరస్వతి

## ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### - ముద్దాయిపై పిడి యాక్ట్ అమలు

**ఎర్రచందనం తిరుపతి కార్పొరేషన్, మార్చి 24, ప్రభాతవార్త** ఎర్రచందనం అక్రమ రవాణాకు పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న తమిళనాడుకు చెందిన శివమణి గోవిందన్ ఎలియాస్ శివమణిపై పీడీయాక్ట్‌ను టాస్క్ ఫోర్సు అధికారులు అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ అమలులో భాగంగా టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా నమోదైన కేసులను నిరూపించే విధంగా దర్యాప్తు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన కేసుల్లో ముద్దాయిగా ఉన్న శివమణి గోవిందన్ (35)ను అరెస్టు చేశారు. ఇతను తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునామత్తూరు తాలూకా, అత్తిపట్టు పోస్టు లోని నల్లపట్టు గ్రామానికి చెందిన వ్యక్తి. ఇతనిపై పీడీ యాక్ట్ కు టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు సిఫారసు చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ గారు పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యక్తి విలువైన ఎర్రచందనాన్ని కొల్లగొడుతూ అటవీ వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరములు చేస్తూ ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తున్నది.

## మరో సైబర్ నేరంను ఛేధించిన సైబర్ పోలీసులు

### - బాధితుడికి రూ.1.35 లక్షలు రికవరీ చేసి ఇచ్చిన వైనం

**చిత్తూరు, మార్చి 24 ప్రభాతవార్త:** చిత్తూరు సైబర్ పోలీసులు మరో సైబర్ నేరంను ఛేధించి బాధితుడు పోగొట్టుకున్న 1,35,900 రూపాయలను రికవరీ చేసి ఇచ్చారు. బాధితుడి ప్రమేయం లేకుండా తన క్రెడిట్ కార్డు నుండి రెండు విడతలుగా 1,35,900 రూపాయలు అమెజాన్ పే కి సైబర్ నేరగాళ్ళు కాజేయడంతో సత్వరం గుర్తించి బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో అతను పోగొట్టుకున్న మొత్తం రికవరీ అయ్యింది. చిత్తూరు సబ్ డివిజన్ పరిధిలో యాదమరి మండలానికి చెందిన ఒక వ్యక్తికి ఈ నెల 20వ తేదీ రాత్రి 10.40 గంటలకు అతని ఫోన్‌కు వరుసగా రెండు సార్లు ఓటిపి మెసేజ్‌ల వచ్చాయి. మొదటి సారి 1,12,900 రూపాయలు ఆమెజాన్ పే ద్వారా డెబిట్ అయినట్లు, ఆ తరువాత మరొక సారి 23 వేల రూపాయలు డెబిట్ అయినట్లు మెసేజ్‌లు వచ్చాయి. తన ఫోన్‌కు వచ్చిన మెసేజ్‌లను గుర్తించిన ఆ వ్యక్తి ఏం జరుగుతుందో అర్థం కాక రాత్రి 10.50 గంటలకు యాదమరి ఎస్ఐ ఈశ్వర్ యాదవ్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాడు. ఎస్ఐ ఈశ్వర్‌యాదవ్ సూచన మేరకు బాధితుడు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసి 21వ తేదీ ఉదయం చిత్తూరు సైబర్ క్రైమ్ పోలీసు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు.

